


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 195 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 24 శనివారం ఆగస్టు 2024 పేజీలు: 11 వెల: రూ. 6/-



# బుల్డోజర్ దండయాత్ర ?

ఇప్పటివరకు ప్రముఖుల కట్టడాలు, గెస్ట్ హౌస్‌ల జోలికి వెళ్లలేదు హైడ్రా. దీనికి ప్రధాన కారణం ఆ ఫాంహౌస్‌లు హైడ్రా పరిధిలో లేకపోవడమే అనే టాక్ విన్పిస్తోంది. దీంతో త్వరలో 111 జీవో పరిధిలోని ప్రాంతాలను కూడా హైడ్రా కిందకు తీసుకొచ్చి అసలు టార్గెట్ ను అప్పగిస్తారనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నిబంధనలకు విరుద్ధంగా కట్టిన ప్రముఖుల గెస్ట్‌హౌస్ లపై చర్యలుంటాయా.? చెరువుల ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లు, పార్కుల్లో నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న హైడ్రా ? బడాబాబుల ఫాంహౌస్‌ల పని పడుతుందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.

### 15 రోజులుగా కొనసాగుతోన్న అక్రమ కూల్చివేతలు

### నగరంలో నిలిచిన బుల్డోజర్ పనులు

### బఫర్‌జోన్లలో పనులు మొదలు

### 111 జీఓ పరిధిలోకి హైడ్రా ?

### బీఆర్ఎస్ నేతలే టార్గెట్

### బడా బాబుల పని పడుతుందా...!?

**ఎటిటర్ అనిల్ కుమార్ ఆగస్టు 23,** అక్రమ నిర్మాణాల కూల్చివేతతో టాపిక్ ఆఫ్ ది న్యూస్‌గా మారింది హైడ్రా. 15 రోజులుగా బుల్డోజర్లతో దండయాత్ర చేస్తోంది. ఒక్కోరోజు ఒక్కో ప్లేస్‌లో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఉన్నట్లుండి సిటీలో కూల్చివేతలు బంద్ చేసి.. ఓఆర్ఆర్ అవతల డిమాలిష్ మొదలుపెట్టింది హైడ్రా. ఇదే ఇప్పుడు అందరిలో అనుమానాలకు కారణం అవుతోంది. ఉస్మాన్ సాగర్, హిమాయత్‌సాగర్ ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ కట్టడాల కూల్చివేత మొదలు పెట్టింది హైడ్రా. దీంతో అసలు కథే వేరే ఉందంటూ అనుమానాలు మొదలయ్యాయి. రాజకీయ కక్ష సాధింపు కోసమే హైడ్రాను ఏర్పాటు చేశారని.. నెక్స్ట్ కేటీఆర్

మిగతా 2లో

## 18 వేల కోట్లు చేశాం..
# 12 వేల కోట్లు చేయాలి

### 2 లక్షల పైన రుణాలకు కటాఫ్ డేట్

### గడువులోపు 2 లక్షల మీది మొత్తం చెల్లిస్తేనే మాఫీ

### రేషన్‌కార్డు ప్రామాణికం కాదు: మంత్రి పొంగులేటి

2

2 లక్షల పైన రుణాలకు కటాఫ్ డేట్ రూ.2 లక్షలకుపైగా ఉన్న రైతు రుణాల మాఫీకి త్వరలోనే కటాఫ్ తేదీని ప్రకటిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు



2

## దశలవారీగా 2 లక్షల పై రుణాలు మాఫీ

### కుటుంబ నిర్ధారణకు ప్రత్యేక యాప్

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2

దశలవారీగా 2 లక్షల పై రుణాలు మాఫీ రూ. 2 లక్షలకుపైగా రుణం ఉన్న రైతులకు దశలవారీగా మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు



### జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు
# అవకాశం ఇవ్వండి

### స్పోర్ట్స్ యూనివర్సిటీకి ఆర్థికసాయం చేయండి

### క్రీడా సంస్థల అప్‌గ్రేడేషన్

### డీపీఆర్‌లను ఆమోదించండి

### కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు సీఎం రేవంత్ వినతి

2



### మహిళా జర్నలిస్టుల దాడిపై
# స్పందించిన మహిళా కమిషన్

### చర్యలు తీసుకోవాలంటూ ఎస్పీకి లేఖ



2

# 6న ఓటరు లిస్ట్‌ల ప్రకటన

### ఎన్నికలకు కార్యాచరణ మెదలుపెట్టిన ఈసీ

### జాబితా ప్రచురణకు షెడ్యూల్ విడుదల

### సెప్టెంబరు 9,10 రాజకీయ పార్టీ నేతలతో సమావేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 23,** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలు, పంచాయతీల్లోని వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ మొదలు పెట్టింది. ఈ ఏడాది జనవరి 31వ తేదీ నాటికే పంచాయతీల పదవీ కాలం ముగిసింది. గత ఏడాది డిసెంబరులోనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కేవలం రెండు నెలల తేడాతోనే ఎన్నికల నిర్వహణకు పోలేకపోయింది. ముఖ్యంగా మార్చిలోనే లోక్ సభ ఎన్నికల హడావిడి మొదలు కావడంతో పంచాయతీ ఎన్నికల విషయాన్ని తాత్కాలికంగా పక్కన పెట్టి, గ్రామాల పాలనను స్పెషల్ అధికారుల చేతుల్లో పెట్టింది. 2019లో తెలంగాణలోని 12, 769 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో జనవరి 21, 25, 30 తేదీల్లో ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత అప్పటి బీఆరఎస్ ప్రభుత్వం మరో 224 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. ఇవన్నీ కలిపి ఇపుడు 12,993 గ్రామ పంచాయతీలు అయ్యాయి. వీటి ఎన్నికల కోసం కులగణన అంశం కీలకంగా మారింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కుల గణను ముఖ్యంగా బీసీకుల గణను చేపడతామని హామీ ఇచ్చింది. రెండు రోజుల




కిందటే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం కుల గణన చేపట్టాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించారు. దీంతో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే అంశంపై సందిగ్ధం నెలకొంది. కానీ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాత్రం తమ పని తాము చేసుకుపోతోంది. అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు లిస్టుల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీ, గ్రామ పంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారు చేయించడం, వాటిని ప్రచురించడం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం

మిగతా 2లో

# దాడికి ప్రతిచర్య తప్పదు

### రాష్ట్రంలో పిరికిపంద పాలన

### బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



రుణమాఫీ కాలేదని పోస్టులు పెట్టినా పోలీసులు కేసులు పెడుతున్నారని, దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తాము కూడా అదే పద్ధతిలో స్పందిస్తామని, దాడికి ప్రతిచర్య తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని కోరుతూ మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం డీజీపీ జితేందర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## 6న ఓటరు లిస్ట్‌ల ప్రకటన

వచ్చే నెల (సెప్టెంబరు) 6వ తేదీన వార్డు వారీ, గ్రామ పంచాయతీల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టులు ఆయా జిల్లాల్లోని మండల అభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు తయారు చేసి గ్రామ పంచాయతీలలో ప్రకటించాలని నిర్ణయించారు. ఆ డ్రాఫ్ట్ ఓటరు లిస్టులపై జిల్లా కలెక్టర్లు, మండల అభివృద్ధి అధికారులు వచ్చే నెల 9, 10వ తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు జరిపి వారి నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారు.డ్రాఫ్ట్ ఓటరు లిస్టులపై సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు అభ్యంతరాలు ఉంటే స్వీకరించి వాటిని వచ్చే నెల 19వ తేదీలోగా పరిష్కరించి 21వ తేదీ నాడు వార్డుల వారీ, గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటరు జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ, మండల పరిషత్ లలో ప్రచురించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డ్ సభ్యుల పదవులకు జరగవలసిన 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా వార్డు వారీ, గ్రామపంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారీ షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన సంబంధిత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నత అధికారులు, ఎలక్షన్ కమిషన్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు.

## దశలవారీగా 2 లక్షల పై రుణాలు మాఫీ

హైదరాబాద్, ఆగస్టు 23 : రూ. 2 లక్షలకుపైగా రుణం ఉన్న రైతులకు దశలవారీగా మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన రుణమాఫీపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. రూ.2 లక్షలలోపు రుణం కలిగి, కుటుంబ నిర్ధారణ కాని రైతులు 4,24,873 మంది ఉన్నారని తెలిపారు. వీరందరి వివరాలను సేకరించి కుటుంబ నిర్ధారణ చేసేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతులు తమ వివరాలను ఇంటికి వచ్చే ఏఈవోకు గానీ, రైతు వేదికల్లో ఉండే ఏఈవోకు గాని అందజేయాలని సూచించారు.రూ.2 లక్షలలోపు రుణం కలిగి ఆధార్‌లో తప్పులతో రుణమాఫీకాని రైతులు 1,24,545 మంది ఉండగా వీరిలో 41,322 మంది సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన 83,223 మందికి ఇంకా రుణమాఫీ కాలేదని చెప్పారు. రుణమాఫీ తర్వాత బ్యాంకులు వేగంగా రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు రూ.18 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బ్యాంకులకు చెల్లిస్తే.. తిరిగి బ్యాంకులు రైతులకు రూ.10,400 కోట్లు మాత్రమే చెల్లించాయని వివరించారు.

## మహిళా జర్నలిస్టుల దాడిపై స్పందించిన మహిళా కమిషన్

కొండారెడ్డిపల్లె: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లెలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటన పట్ల మహిళా కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూలు ఎస్పీకి



మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద లేఖ రాశారు. నిందితులపై తీసుకున్న చర్యలను పేర్కొంటూ నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించారు.కొండారెడ్డిపల్లెలో దాడికి గురైన మహిళా జర్నలిస్టులు సరిత, విజయా రెడ్డి శుక్రవారం నేరెళ్ల శారదను కలిశారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. తమపై కాంగ్రెస్ వర్గీయులు దాడి చేశారంటూ ఈ జర్నలిస్టులు గురువారం స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి వీరిద్దరు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 150 మంది తమను చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. 'ఇక్కడ మీకేం పని?' అంటూ తమపై దౌర్జన్యానికి దిగారని ఆ జర్నలిస్టులు తెలిపారు. తాము రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలకు సంబంధించిన మెమోరీ కార్డులను లాక్కున్నారని కూడా వారు ఆరోపించారు. ఈ ఘటనపై వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు మహిళా కమిషన్‌కు వినతిపత్రం అందించారు.

## బుల్డోజర్ దండయాత్ర...

స్నేహితుడి జన్వాడ ఫాంహౌస్.. ఆ తర్వాత 111 జీవో పరిధిలోకి హైడ్రా అడుగు పెట్టబోతుందంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది.ఇప్పటివరకు ప్రముఖుల కట్టడాలు, గెస్ట్ హౌస్‌ల జోలికి వెళ్లలేదు హైడ్రా. దీనికి ప్రధాన కారణం ఆ ఫాంహౌస్‌లు హైడ్రా పరిధిలో లేకపోవడమే అనే టాక్ విన్పిస్తోంది. దీంతో త్వరలో 111 జీవో పరిధిలోని ప్రాంతాలను కూడా హైడ్రా కిందకు తీసుకొచ్చి అసలు టార్గెట్ ను అప్పగిస్తారనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నిబంధనలకు విరుద్ధంగా కట్టిన ప్రముఖుల గెస్ట్‌హౌస్ లపై చర్యలుంటాయా.? చెరువుల ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లు, పార్కుల్లో నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న హైడ్రా ? బడాబాబుల ఫాంహౌస్‌ల పని పడుతుందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. హైడ్రా విధివిధానాల ప్రకారం గెస్ట్ హౌస్‌లపై చర్యలకు అవకాశం లేదని తెలుస్తోంది. అందుకే హైడ్రా అధికారాలు, పరిధి పెంచేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతస్థాయి అధికారులతో చర్చిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.111 జీవో పరిధిలో ప్రాంతాలను హైడ్రా కిందకు తేవడం వెనక భారీ వ్యూహమే ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. 111జీవో పరిధిలోని ఏరియాలో చాలామంది బీఆర్ఎస్ నేతలకు వందల ఎకరాల భూములు, ఫాంహౌస్‌లు ఉన్నట్లు ఎప్పటినుండో కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అందుకే గత ప్రభుత్వ హయాంలో 111 జీవో ఎత్తేసే ప్రయత్నం జరిగిందన్నది కాంగ్రెస్ వాదనగా ఉంది. ఇప్పుడు ఒకవేళ 111 జీవో పరిధిలోకి హైడ్రా వెళ్తే ఏయే బీఆర్ఎస్ నేతలు టార్గెట్ కానున్నారన్నది ఆసక్తికరంగా మారింది. అయితే బీఆర్ఎస్ కూడా అలర్ట్ అయింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో కట్టిన నిర్మాణాలు..111 జీవో పరిధిలో ఉన్న కాంగ్రెస్ నేతల ఫాంహౌస్ లు, ఆక్రమిత భూముల వివరాలు సేకరించే పనిలో పడింది.

ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు చాలామంది ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న కాంగ్రెస్ ముఖ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు సంబంధించిన భవనాలు, ఫాంహౌస్ నిర్మాణాలను ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ ఎప్పుడు వీటిని కూల్చివేస్తారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అన్ని అక్రమ కట్టడాలపై చర్యలు ఉంటాయా.. లేక మీకు టార్గెట్ ఉన్న నేతల ఆస్తులనే ధ్వంసం చేస్తారా అని కృశ్నన్ చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ కూడా ఇప్పటికే బఫర్ జోన్లలో కాంగ్రెస్ కీలక నేతలకు ఎవరెవరికి నిర్మాణాలున్నాయో బహిరంగంగానే ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ సర్కార్‌పై ఒత్తిడి పెరుగుతోంది.ఇప్పుడు రేవంత్ సర్కార్ హైడ్రా పరిధిలోకి 111 జీవో ప్రాంతాలను తీసుకొస్తుందా.. ఒకవేళ తీసుకొస్తే కాంగ్రెస్ నేతల గెస్ట్ హౌస్‌లపై చర్యలు తీసుకుంటారా అనేది ఆసక్తికరంగా మారింది. ఆరోపణలు, విమర్శలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హైడ్రా సెంట్రిక్‌గా డైలాగ్ వార్ నడుస్తోంది. వీటిని పట్టించుకోకుండా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాత్రం తన యాక్షన్ తాను చేసుకుంటూ బుల్డోజర్లతో ముందుకు సాగుతూనే ఉన్నారు. అయితే ఈ బుల్డోజర్ల టార్గెట్ బీఆర్ఎస్ నేతల ఆక్రమణలేనా? కాంగ్రెస్ నేతల ఆక్రమణలను సైతం పెకిలించేందుకు సిద్ధమౌతున్నాయా అన్నది చూడాలి మరి.

## 18 వేల కోట్లు చేశాం.. 12 వేల కోట్లు చేయాలి

హైదరాబాద్, ఆగస్టు 23: ఇప్పటివరకు రూ.18 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని, ఇంకా రూ.12 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉన్నదని మంత్రి పొంగులేటి వెల్లడించారు.రూ.2 లక్షలకుపైగా ఉన్న రైతు రుణాల మాఫీకి త్వరలోనే కటాఫ్ తేదీని ప్రకటిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ.2 లక్షలకుపైగా రుణం ఉన్న అర్హులైన రైతులు ముందుగా ఆపై రుణాన్ని చెల్లించిన తరువాత మాఫీ చేస్తామని ప్రభుత్వం ముందే ప్రకటించిందని గుర్తుచేశారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రామాణికం కాదని, తెల్ల రేషన్‌కార్డు ఆధారంగా రుణమాఫీ చేస్తున్నామనేది పూర్తిగా అవాస్తవమని స్పష్టంచేశారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ఎక్కడైనా అధికారులు తెల్ల రేషన్‌కార్డు ఆధారంగా రుణమాఫీ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూ.2 లక్షలకు పైబడిన రుణమాఫీకి నెలో, రెండు నెలలో కటాఫ్ తేదీ పెట్టి, రైతులు ఎక్కువ ఉన్న రుణాన్ని చెల్లించగానే వారి ఖాతాలో రూ.2 లక్షలు జమ చేస్తామని వివరించారు.ఈ నిబంధన ఎందుకు పెట్టారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, రైతులకు రుణమాఫీ తర్వాత మళ్లీ లోన్ రావాలంటే పూర్తిగా రుణం మాఫీ కావాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. అందుకే రూ.2 లక్షలకుపైగా ఉన్న రుణం రైతులు చెల్లిస్తే వారికి మొత్తం మాఫీ అయి, తర్వాత మళ్లీ రుణం వస్తుందని తెలిపారు. సాంకేతిక కారణాలతో రూ.2 లక్షల వరకు రుణం ఉన్న కొందరు రైతులకు రుణమాఫీ కాలేదని, వారికి కూడా పూర్తిస్థాయిలో మాఫీ చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని సీఎం కుర్చీ నుంచి దించేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, ఇందుకోసం తనను, భట్టి విక్రమార్కను, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సాకుగా చూపుతున్నారని పొంగులేటి పేర్కొన్నారు. కానీ, తమకు అన్ని విషయాలపై స్పష్టత ఉన్నదని, తమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే అని స్పష్టంచేశారు. రాష్ట్ర క్యాబినెట్‌కు సుతీ సన్నాయి లేదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానమిచ్చారు. 'మా క్యాబినెట్‌కు ఏముందో మాకు తెలుసు.. మా క్యాబినెట్ ఎంత స్వేచ్ఛా వాతావరణంలో పనిచేస్తున్నదో మాకు తెలుసు. ఏ పవర్స్ ఉన్నాయో మాకు తెలుసు' అని పేర్కొన్నారు. తల తాకట్టు పెట్టయినా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పారు.తెల్ల రేషన్‌కార్డులకు సంబంధించి మంత్రులతో సబ్‌కమిటీ వేశామని, త్వరలోనే కార్డులు జారీ చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ప్రజల అభిప్రాయం మేరకు తెల్ల రేషన్‌కార్డులను, ఆరోగ్యశ్రీ కార్డులను వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఇక కొత్త రెవెన్యూ చట్టాన్ని దేశానికి ఆదర్శంగా తీసుకొస్తున్నట్టు తెలిపారు. ప్రజలు, మేధావుల నుంచి సూచనలు, సలహాలు తీసుకునేందుకు ఈ నెల 23, 24, 25 తేదీల్లో రెవెన్యూ యాక్ట్‌పై కలెక్టరేట్లలో సదస్సులు నిర్వహిస్తున్నట్టు వివరించారు.పేదలందరికీ నాలుగేండ్లలో ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. తొలి విడతలో రూ. 22 వేల కోట్లతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించారు. నిజంగానే దాడి జరిగి ఉంటే, నివేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవకాశం ఇవ్వండి

ఢిల్లీ:జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులన్నీ తెలంగాణలో ఉన్నాయని, భవిష్యత్తులో ఆసియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించే అవకాశం ఇప్పించాలని, 2025 జనవరిలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు వేదికగా హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ముఖ్యమంత్రి శుక్రవారం సాయంత్రం కేంద్రమంత్రి మాండవీయ తో సమావేశమయ్యారు.తెలంగాణ యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో అన్ని రకాల క్రీడలకు సంబంధించిన శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్పోర్ట్స్ యూనివర్సిటీకి అవసరమైన ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా పథకం కింద నిధులు విడుదలను పెంచాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం, సెంట్రల్ యూనివర్సిటీలోని షూటింగ్ రేంజ్, ఎల్ బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలలో మౌలిక వసతుల అభివృద్ధికి తాము ఇప్పటికే పంపించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## దాడికి ప్రతిచర్య తప్పదు

హైదరాబాద్, ఆగస్టు 23 : రుణమాఫీ కాలేదని పోస్టులు పెట్టినా పోలీసులు కేసులు పెడుతున్నారని, దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తాము కూడా అదే పద్ధతిలో స్పందిస్తామని, దాడికి ప్రతిచర్య తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని కోరుతూ మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం డీజీపీ జితేందర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పిరికిపంద పాలన నడుస్తున్నదని, రైతులకు సమాధానం చెప్పలేని చేతకాని దద్దమ్మ సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. ఆయనకు పాలన చేతకాదని దుయ్యబట్టారు. మహిళా జర్నలిస్టులపై దాడిని ప్రస్తావిస్తూ.. 'జర్నలిస్టులను కూడా కొడితే రాష్ట్రం ఏం కావాలి?' అని కేటీఆర్ ప్రశ్నించగా.. జరిగింది పొరపాటేనని డీజీపీ ఒప్పుకున్నారని తెలిసింది. 'మీరు ఫోన్ చేయగానే నేనే స్వయంగా ఇన్వాల్వ్ అయ్యాను. వాళ్లను ఎస్కార్ట్ ఇచ్చి హైదరాబాద్‌కు పంపాలని పోలీసులను ఆదేశించాను. ఘటనపై ఎఫ్‌ఐఆర్ కూడా నమోదు చేయించాను' అని డీజీపీ హామీ ఇచ్చినట్లు సమాచారం. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. మీరు మా గొంతు నొక్కొద్దు' అని కేటీఆర్ కోరగా.. 'వందశాతం మీతో ఏకీభవిస్తాను. ఇకపై ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నాకే నేరుగా చెప్పండి. పరిష్కరించేందుకు ప్రయత్నిస్తా' అని డీజీపీ చెప్పినట్లు సమాచారం

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## బంధం చర్ల హత్యాయత్న ఘటన

# బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి

**అక్షర విజేత: చింతలపూడి** ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం బంధం చర్ల హత్యయత్న ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని చింతలపూడి మాలల జేఏసీ నాయకులు కలుకుర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. భారత్ బంద్ రోజు హెూటల్ మూసివేయమన్నందుకు దివాకర్ అనే వ్యక్తి పవన్ కుమార్ అనే యువకుడిపై దాడి చేసిన సంఘటన తెలిసిందే. దీనికి బాధ్యులైన వారిని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చూపలేదని వారిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్న సెక్షన్ ల కింద కేసురిజిస్టర్ చేసి దోషులను శిక్షించాలని లేనిపక్షంలో చలో టీ నర్సాపురం, చలో బంధం చర్ల పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. దళిత యువకులపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలని దళితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దళితులపై తప్పుడు కేసులు బనాయించిన పోలీసుల వైఖరిని ఆయన తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో ముళ్ల గిరి ఇమ్మానియేల్, లంకపల్లి భాను, పండు, నాగరాజు, నత్త చిన్ని మొదలగు వారు పాల్గొన్నారు.




# మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండలం గుమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు బాగుంటేనే ఇల్లు బాగుంటుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లోఅంగన్వాడి సెంటర్ లో నిర్వహించారు , ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఫమేల సత్పతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్ర వారం అంగన్వాడి కేంద్రాల్లో సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు, సభను మహిళలంతా వినియోగించుకోవాలని ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు, గర్భిణీలు, మహిళలు ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర సమస్యల పై చర్చించే అవకాశము వుంటుందని తెలిపారు, అదే విధంగా మహిళలు సరైన పోషకాహారం తీసుకోవాలని, రక్త హీనత కొరకు వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు, ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతి రావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మరియు జిల్లా వైద్యాధికారి సుజాత, మెడికల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తాసిల్దార్ నవీన్ ఎంపీడీవో వేణు గోపాల్ సిడిపిఓ కస్తూరి, ఏ సి డి పి ఓ నర్సింగా రాణి, ఎంపీ ఓ రాజ గోపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఐకెపి ఎపిఎం నర్మదా,ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి ,పంచాయతీ సెక్రటరీ,పోషన్ అభియాన్ సిబ్బంది, సఖి, చైల్డ్ లైన్, వైసిపిఎస్ హబ్,వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ హాజరయ్యారు.




# రైతు రుణమాఫీ పై రైతులు ఆందోళన పడవద్దు

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలో రైతు రుణమాఫీ పై రైతులు ఆందోళన పడవద్దు అని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు చొప్పదండి మండలంలో మొత్తం రైతుల వివరాలు తెలుపుతూ 2018 నుండి 2023 వరకు మొత్తం 5170 మందిలో 3716 మందికి రైతు రుణమాఫీ అయింది అని మిగత వారికి వారి వారి వ్యక్తిగత కారణలచే రుణమాఫీ కాలేదు అని రుణమాఫీ కానీ వారి వద్ద నుండి తిరిగి అప్లికేషన్స్ స్వీకరించి తరువాత నిబంధనలకు సరిచూసుకొని రుణమాఫీ చేయబడును అని తెలిపారు కావున రైతులు ఆందోళన చెందవద్దు అని అన్నారు తెలంగాణ లో టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఒక లక్ష రూపాయలు మాఫీ చేస్తానని చెప్పి చెయ్యలేదు ఇప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు మాట్లాడుతున్నారు పది సంవత్సరాల దోచుకున్నది సరిపోనట్టు మాట్లాడుతున్నారు అని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మెన్ మునిగాల రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే ఆశోక్, పెరుమాండ్ల మానస- గంగయ్య గౌడ్, జిల్లా బి.సి సెల్ జనరల్ సెక్రటరీ గుర్రం రమేష్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కడారి శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది రాజేందర్, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణా హరి, మల్లీశ్వరి, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, మైనారిటీ సెల్ మండల ప్రెసిడెంట్ జహీర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రటరీ నల్లాల అఖిల్, మండల అధ్యక్షుడు తాండ్ర వేణుగోపాల్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోస్కుల కొమురెల్లి, శ్రీనివాస్, స్వామి, నరేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కనుమల్ల రాజశేఖర్, సీనియర్ నాయకులు మావురపు రాములు, గంగరాం, మచ్చ రమేష్, నెరుమట్ల మల్లేశం, సోమిడి శ్రీను, టోని, సంపత్, మొగిలి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



## పాడి పశువులు పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన

### మండల మహిళా సమాఖ్య-మహిళా శక్తి ప్రోగ్రాం

**అక్షరవిజేత,చారకొండ:**మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండలం మహిళా సభ్యులకు శ్రీనిధి బ్యాంకు ద్వారా ఋణాలు మంజూరు చేయుటకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏపీఎం బాలచందర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో అధికారులు మాట్లాడుతూ మహిళలు శ్వాసక్తితో ఎదగడానికి మహిళలకు బ్యాంకుల ద్వారా ఋణాలు మంజూరు చేయడానికి,అందులో భాగంగానే మహిళలు సభ్యురాలు ఉండాలని అలాంటివారికి శ్రీనిధి బ్యాంకు ద్వారా పాడి పశువులు,పౌల్ట్రీ,పెరటి కోళ్ల పెంపకం ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని,ఋణాలు పశు వైద్యశాల, బ్యాంక్,శ్రీనిధి బ్యాంక్ ద్వారా ఇప్పించడం జరుగుతుంది. పాడి పశువులు ఒక గేదె లేదా పశువు ఖరీదు 93,500 రూపాయలు. పెరటి కోళ్లు ఒక కోడి ఖరీదు 35 రూపాయలు ఉంటుందని,ఎలాంటి సబ్సిడీ ఉండదని,ఋణాలు వాయిదాల పద్ధతిగా తిరిగి చెల్లించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్, పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, యూపీఐ బ్యాంక్ మేనేజర్ నరసింహ, సీసీలు విమల మాధవి,ఎంఎంఎస్,వివో ఏలు,మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సీపీఎస్ రద్దుకు డిమాండ్

### బ్లాక్ డే భాగంగా లో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**అక్షరవిజేత,పాపన్నపేట**సీపీఎస్ ను రద్దుచేసి తక్షణమే




ఓపిఎస్ ను అమలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. సీపీఎస్ ను రద్దుచేసి తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.గత ప్రభుత్వం తెచ్చిన జిఓ ఎం ఎస్ 28 కు వ్యతిరేకం గా సీపీఎస్ బ్లాక్ డే లో భాగంగా పాపన్నపేట మండలం పొడిచన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా %ఎజూం% ఉపాధ్యాయులు మాట్లాడుతూఇప్పటివరకు దేశంలో హిమాచల్ ప్రదేశ్, ఝార?ండ్, పంజాబ్, చత్తీస్గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పాత పెన్షన్ అమలులో ఉందని, మన రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్ కె. కిషన్,డాక్టర్.బి దేవయ్య,పి భద్రయ్య, జి.భవాని ప్రసాద్, శివలింగగౌడ్, కొడపాక శివశంకర్, డి.గన్ను జి.సుబ్బారావు, పాషా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాజిల్ హుస్సేన్, పంతుల రమేష్,కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండలో ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులతో వారి సమస్యలపై శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించి కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు యల్లమల గోపీచంద్ మాట్లాడుతూ.. స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ రూ. 8400 కోట్లు వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి దంపతులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు. మల్లయ్య, ప్రభాకర్, సుబ్బారావు కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## ఎల్ఓసి అందజేత

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఎస్ రాజన్న అనే



వ్యక్తి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతు, హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికపరంగా స్తోమత లేకపోవడంతో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని కలిసి మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2లక్షల ఎల్ఓసి ని అందజేసారు. అందుకు కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిపిఎస్ వద్దు - ఓపిసి ముద్దు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్ మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సిపిఎస్ విధానం వద్దని, ఓపిఎస్ విధానం ఉపాధ్యాయ ఉద్యోగులకు ముద్దు అని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆగస్టు 23ను బ్లాక్ డే గా ప్రకటిస్తూ శు క్రవారం రోజున మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వనికి నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గత ప్రభుత్వం అమలు చేసిన జీ.వో నంబర్ 28 ప్రతులను ఉపాధ్యాయుల బృందం దగ్ధం చేశారు. సిపిఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగులకు తీరని నష్టం జరుగుతుందని, వెంటనే నూతన ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, ఓపిఎస్ విధానాన్ని వెంటనే నూతన ప్రభుత్వం అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండల ఎస్సైగా బాధ్యత చేపట్టి విధులు నిర్వహిస్తున్న వెంకట్ రెడ్డి ని శుక్రవారం గోకారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి,బొడ్డుపల్లి కొండల్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని,గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దల సహకారం ఉండాలని అన్నారు.




## ఆర్డిఓ కి వినతి పత్రం అందించిన కటా కుమారస్వామి

అక్షర విజేత నర్సంపేటదివి 8/8/2024 నాడు నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో తనిఖీ చట్టం సెక్షన్ 2 (జె)(1) ప్రకారం సెక్షన్ 6(3) బదలాయింపు చట్టం ప్రకారం చెన్నారావుపేట ఎమ్మార్వో కార్యాలయం పిలుపుమేరకు తనిఖీలు ఈరోజు 12 గంటలకు తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో జల్లి చెరువు రావికుంట 110 సర్వే ప్రకారం జల్లి శివారులో గవర్నమెంట్ భూమిగానే చూపిస్తుంది కానీ అదిలాబాద్ శివారులో 1956 నుండి 2005 వరకు 3 ఎకరాల 30 గుంటలు గల భూమి 2014-15 వచ్చేసరికి 16 ఎకరాల 37 గుంతల పట్టా భూములుగా చూపిస్తూ ఒక అడంగల్ లో గ్రామాల విలీనం అని శిఖం భూమి అమీనాబాదులో బాధలయించడం అని రాసి ఉంది అది రాసిన వారు ఏ అధికారి ఎవరు అని ప్రశ్నించగా డిప్యూటీ ఎమ్మార్వో గారు మాకు తెలియదు అంటూ ఘర్షణకుదిగుతూ ప్రెస్ వాళ్ళు ఎలా వస్తారు ఫోటోలు ఎలా తీస్తారు అని వాదనకు దిగారు పబ్లిక్ డిమాండ్ లో ఉంచాల్సిన విషయాలు ప్రైవేట్ కరణ కాదు కదా ఎంత ప్రశ్నించినప్పటికీ మేడం వినలేదు మరి ఈ కేసు గత నాలుగు సంవత్సరాల నుండి హైకోర్టు మరియు లోకాయుక్త లో ఆర్డీవో గారు షురూ శిఖం భూమిలో ఎలాంటి పట్టాలు లేవు అని రాసినారు ఆ విషయాన్ని అధికారుల సహాయంతో అక్రమ నా జరిగిందని నిరూపించడం కోసం సమాచార హక్కు చట్టం తనిఖీ కోరడం జరిగింది ప్రభుత్వ రాష్ట్ర గౌరవ ప్రధాన కార్యదర్శి గారికి సిబిఐ కార్యాలయానికి మరియు కలెక్టర్ కార్యాలయానికి ఆర్డిఓ కార్యాలయానికి దానికి కోరడం జరిగింది అధికారులు ఎలా తప్పుదోవ పట్టిస్తున్నారో ప్రభుత్వానికి కండ్లుకు పట్టినట్టు చూపించడానికి అమీనాబాద్ శివారు గల జల్లి రావికుంట చెరువు హద్దుల ప్రక్కన3 ఎకరాల 30 గుంటలు ఉన్న భూమిని ఇదే నెంబర్ తో జల్లి మత్తడి వరకు అక్రమ పట్టాలు జరిగినాయి లొకేషన్ పహానిలు తీసుకున్నట్లయితే ఒక ఎకరానికి గవర్నమెంట్ పట్టా నెంబరు ప్రైవేట్ పట్టా నెంబరు అక్రమానికి 16 ఎకరాల37 గుంటల భూమిఅమ్మినాబాద్ శివారు గల భూమి నక్షాలు చూపిస్తుంది ఈ విషయాన్ని గతంలో కూడా డివిజన్ సర్వేర్ చెరువు



బౌండరీలో 16 ఎకరాల 37 గుంటలు వచ్చింది అని నిర్ధారణ అయినప్పటికీ చెరువు హద్దులు మరిచి అక్రమాలకు కొందరు అధికారులు సహాయం చేస్తున్నారు పహానీలు 2006 నుండి 2013 వరకు లేవు కదా మేడం ఒక వేళావి లేనప్పుడు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి సంబంధిత కార్యాలయం చెల్లి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఉంది అని అడగగా మీరు ఎవరు అంటూ మాట్లాడి ఒక పౌరున్ని కించపరిచే విధంగా ఒక భారత పౌరుడు అలా అనడం చట్టపరమైన నేరం అంటూ ప్రభుత్వ పనులకు చెల్లిస్తున్నాను నాపై గవర్నమెంట్ అప్పు కూడా మీరు తీసుకున్న జీతాలు కూడా ఒక సామాన్య పౌరుని మీద పడుతాయిఅని అధికారులు గుర్తించాల్సిన బాధ్యత ఉంది ఈ విషయం పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని సమస్యను తప్పుదోవ పట్టించారు అది గమనించిన సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు ఆర్డిఓ గారిని ఆశ్రయించి మీ ఆధ్వర్యంలో అమీనాబాద్ శివారు గల అడంగల్ పానీలు తెప్పించి ఏ అధికారి అక్రమాలకు పాల్పడ్డారు మీ ఆధ్వర్యంలో తనిఖీ జరపాలని కోరుతూ దరఖాస్తు సమయం 3 గంటల ప్రాంతాన కోరడమైనది ఈ తనిఖీలో భాగంగా జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్యం వీరేందర్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జాటోత్ యాకూబ్ నర్సంపేట ప్రధాన కార్యదర్శి నూనె అశోక్ నల్లబెల్లి అధ్యక్షులు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు,

## ఆడపిల్లలపై అఘాయిత్యాలు చేస్తే తక్షణమే కఠిన శిక్ష లేదా ఉరి తీయాలి

ఆడపిల్లలపై అగత్యాలు చేయాలని ఆలోచన కూడా రాకుండా భయపడేలా కఠిన శిక్షలు ఉండాలి

మహిళా సంఘాల ఆధ్వర్యంలో చర్చ వేదిక

పాల్గొన్న మాజీ ఎంపీపీ చిలక రవీందర్

అక్షర విజేత,చొప్పదండి: పలు స్వచ్ఛంద మహిళాసంఘాల ఆద్వర్యంలో సమాజంలో ఆడపిల్లలపై జరుగుచున్న అఘాత్యాలపై చర్చా వేదిక సమావేశంలో తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా మట్లాడుతూ, 78 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశం రేప్ లు హత్యలు చేయగలిగె స్వాతంత్ర్యం ఇవ్వగలిగింది కానీ సమాజం మీద భయం బాధ్యత నేర్పలేకపోయింది. పాలకుల చేతగానితనం అనుకోవాలో మహిళల పట్ల నిర్లక్ష్యం అనుకోవాలో అర్థం కావడం లేదు అని అన్నారు. ఒక ఆడపిల్ల స్వేచ్ఛగా భయం లేకుండా ఈ సమాజంలో తన బతుకునీ తాను బతలేకపోతుంది. జంతువులు సైతం సిగ్గుపడేలా మృగాలుగా మారి ఒక తల్లికి పుట్టిన విషయం కూడా మర్చిపోయారు. తల్లి గర్భంలో రక్తపు ముద్దగా మొదలైన జీవం మృగంగా మారి మరో తల్లిని అతి కిరాతకంగా పాశవికంగా తన మాన ప్రాణాలను రక్తపుటేరులుగా మార్చింది. ప్రాణాలు కాపాడే వృత్తిలో వున్న ఆ బిడ్డ పడ్డ నరకం తలుచుకుంటే ఒళ్ళు గగురుపాడుస్తుంది, భవిష్యత్తు మీద ఎన్నో ఆశలతో ఎంతో కష్టపడి అహర్నిశలు సేవలందించిన తన బిడ్డ అలా నిర్జీవంగా పడి ఉండడం చూసిన ఆ తల్లిదండ్రుల బాధ ఊహించలేము. కొంతమంది అంటారు మహిళలు బట్టలు నిండుగా వేసుకుంటే ఇలాంటి ఆలోచనలు రావు అని మరి డాక్టర్ వేసుకున్న కోట్ లో ఏం అశ్లీలత కనిపించింది. నేలల పసికందు నుండి పండు ముస్తలి వాళ్ళను కూడా వదలడం లేదే, ఏ సమాజంలో బతుకుతున్నాం. ఎటు పోతుంది దేశం. రేప్ చేసిన వాడు నేనే చేశాను ఏం చేస్తారో చేసుకోండి మహా అయితే అరెస్ట్ చేస్తారు ఎలాగోలా బయటికి వస్తా ఇలాగే మహిళలను మాన ప్రాణాలను తీస్తా అని ఎలాంటి బెదురు లేకుండా సమాజానికి సవాల్ విసురుతున్నాడు. ఎటు పోతుంది సమాజం. రోజు రోజుకి పెరుగుతున్న దారుణాలను ఏ చట్టాలు ఆపగలుగుతున్నాయి. వెలుగులోకి వచ్చినవి కొన్ని అయితే



రాకుండా లోలోపలనే బలి అయిపోతున్న ప్రాణాలను ఏ న్యాయస్థానాలు కాపాడుతాయి. మహిళలకు రక్షణ లేని దేశంలో స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నందుకు సిగ్గుపడుతున్న. రాజ్యాంగాలు మారుస్తామన్న నాయకులు వాళ్లకు అనుకూలమైన చట్టలకోసం ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాల కోసం చట్టాలను మార్చండి. కేనీసం ఇలాంటి ఆలోచన చేయడానికి కూడా భయడేలా కఠినమైన శిక్షలు ఉండాలి. అక్కడికక్కడే ఉరి తీయాలి. మహిళ మీద ఎలా అయితే హింసించి చంపుతున్నారో ఆ కొడుకులను కూడా అలాగే హింసించి చంపాలి. అలాంటి చట్టాలు ఉండాలి. తల్లితండ్రుల పెంపకం మారాలి ఆడపిల్లల పట్ల బాధ్యతయుతంగా ఉండాలని కొడుకులకు నేర్పాలి. మన ఇంట్లో ఆడబిడ్డలలాగానే సమాజంలోని ఆడబిడ్డలు కూడా అని చెప్పుకోవాలి. ఎంతో పుణ్యం చేస్తే గాని ఆడపిల్లలు పుట్టరు అని పెద్దలు అంటారు కానీ ఇలాంటి సమాజంలో ఆడపిల్లలను కనాలంటే భయపడే రోజులు వచ్చాయి ఆ సమయంలో ఆ బిడ్డ పడ్డ వేదన తలుచుకుంటే మనసుకలిచివేస్తుంది. స్త్రీ లేనిదే జగతికి మనుగడలేదని తెలుసుకోలేకపోతున్నారు. నాడు దిశ నేడు మౌమిత రేపు (రేప్) మరో మహిళ. దీనికి అంతం ఎక్కడ, గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం రావాలి. డబ్బున్న వాళ్లకు సత్వర న్యాయాలు జరుగుతాయి కానీ పేద మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల జీవితాలు ఇలా ముగియవలసిందేనా అని అన్నారు. ఈకార్యక్రమంలో మహిళాదికారులు, అనాదికారులు, పలు స్వచ్ఛంద మహిళాసంఘాల అధ్యక్షులు,మహిళలు మొదలగువారు పాల్గొన్నారు.

## 27 న పూర్వ విద్యార్థులకు ఆహ్వానం

ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 2003 నుండి 2023 వరకు విద్యార్థి విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకున్న వాళ్లందరికీ పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్, ఆహ్వానం తెలియజేశారు. కాగా ఈ యొక్క కార్యక్రమం 24 తారీకు ఆగస్టు రోజున జరగవలసిన కార్యక్రమం కొన్ని అనివార్య కారణాలవల్ల 24 తారీకు నుండి మంగళవారం 27 తారీకు మార్చడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పూర్వ విద్యార్థి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ... రావాల్సిందిగా, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్, తెలియజేశారు

అక్షర విజేత

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్.సి.సి ఏర్పాటుకు దృవీకరణ పూర్తి అయినట్లే

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ మండల కార్యాలయాల ప్రక్కనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి యూనిట్ ఏర్పాటుకు దృవీకరణ పూర్తి అయినట్టుగా మోర్తాడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.పెద్దన్న తెలిపారు. శుక్రవారం రోజున మోర్తాడ్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలను నిజామాబాద్ ఎన్.సి.సి. అధికారుల బృందం సందర్శించి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశాలమైన ప్రదేశాన్ని, డిగ్రీ కళాశాలలో గల గదులను, కంప్యూటర్ ల్యాబ్ ను, విద్యార్థుల సంఖ్యను, మౌలిక వసతులను జిల్లా ఎన్.సి.సి అధికారుల బృందం పరిశీలించినట్లు తెలిపారు. మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.సి.సి యూనిట్ కొరకు గత రెండు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేయడం జరిగిందని, జిల్లా ఎన్.సి.సి. బృందం అధికారులు పర్యటించి ధ్రువీకరించరని ఆయన తెలిపారు. దేశ రక్షణలో త్రివిధ దళాలు నిర్వహిస్తున్న విధులపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, సైనిక శిక్షణకు, క్రమశిక్షణకు, దేశభక్తి పెంపొందించుటకు ఎన్ .సి.సి. ఎంతో ఉపయోగ పడుతుందని ప్రిన్సిపాల్ టి.పెద్దన్న అన్నారు. విద్యతోపాటు ఎన్.సి.సి. సైతం విద్యార్థులకు ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ సైతం



ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ పెద్దన్న తెలిపారు. ఎన్.సి.సి యూనిట్ ఇంచార్జ్ గా అసిస్టెంట్, ప్రొఫెసర్ హిస్టరీ మద్రిపల్లి భూపతిని నియమిస్తున్నట్లు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి. పెద్దన్న తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.సి.సి యూనిట్ ఏర్పాటుకు సహకరించిన జిల్లా ఎన్.సి.సి బృందం అధికారులకు, అధ్యాపకుల బృందం తరపున, విద్యార్థుల తరపున, విద్యార్థుల తల్లిదండ్రుల తరపున, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**మొక్కల సంరక్షణ సమాజంలో అందరి బాధ్యత**

**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల......**

**అక్షరవిజేత కోదాడ**భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల,కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ , సిజిఆర్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ యాశాల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ యంగ్ ఎర్త్ లీడర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచేందుకు గ్రీన్ రెవల్యూషన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఔషధ మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పాఠశాలలతో పాటు ప్రతి ఇంట్లో ఔషధ మొక్కలు నాటాలని తల్లిదండ్రులు బీపి,షుగర్ వంటి ఇతర వ్యాధుల భారీ నా పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు 50 మొక్కలను దత్తత తీసుకొని నాడీ వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ యల్.దేవరాజు, శంకరయ్య పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** గత రెండు రోజుల క్రితం నిజామాబాద్ నగరంలోని ఆనంద్ నగర్ ప్రాంతం కాలువలో పడి రెండేళ్ల చిన్నారి అనన్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆదేశాల మేరకు నగర బిఆర్ఎస్ సీనియర్ నాయకుల బృందం చిన్నారి అనన్య కుటుంబ సభ్యులైన తల్లి పూజ, తండ్రి మారుతీ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. అదేవిధంగా భవిష్యత్ లో మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా బాధితులకు ఎదురయ్యే సమస్యలకు అన్ని విధాల బిఆర్ఎస్ పార్టీన్ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ద్వారా కూడా ఆర్థిక సాయం అందే విధంగా అన్ని విధాల కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ హామినిచ్చి 10వేల ఆర్థిక సాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదాం రవి చందర్, ఎనగందుల మురళి, విక్రమ్ గౌడ్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధికార దాహం తప్ప.. మహేశ్వరం మీద సబితాకు ప్రేమ లేదు

**రైతు రుణాలు ఎవరికి మాఫీ కాలేదో చెప్పాలి**

**మహేశ్వరం నుంచి గెలిచి – చేవేళ్ల రైతుల కోసం పోరాటమా?**

**వచ్చే ఎన్నికల్లో సబితా స్థానచలనం తప్పదా?**

**మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం**

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం**రైతు రుణాలను మాఫీ చేయాలని ధర్నా చేసిన బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఎవరి అసెంబ్లీ నియోజకవర్గంలో వారు కూర్చొంటే మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి, మాత్రం చేవేళ్ల నియోజకవర్గంలో కూర్చున్నారు.దీంతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కె.ఎల్.ఆర్ హవాకు నియోజకవర్గం మారనుందన్న అనుమానాలు లేవనెత్తుతున్నారు ఇక్కడి ప్రజలు.ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను పట్టించుకోకుండా పక్క నియోజకవర్గం రైతుల కోసం సబితా ధర్నాలో పాల్గొనడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ ను



భవిష్యత్తులో తట్టుకోవటం కష్టం – సీఎం రేవంత్ రెడ్డి సైతం ముచ్చర్ల సభలో ఫోర్త్ సిటీ ఇన్చార్జిగా కేఎల్ఆర్ ను ప్రకటించడంతో మాజీమంత్రి సబితమ్మ జీర్ణించుకోలేక పోతుందని చెబుతున్నారు.అందుకే అధికారం లేక – కేఎల్ఆర్ ను తట్టుకోలేక వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం వదిలి మరోచోటకు వలస పోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ఎస్ఐను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గ్రామ




కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారోడి సురేష్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లచ్చల గంగారెడ్డి, శ్రీను, అశోక్ లు శు క్రవారం రోజున మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సై విక్రం భూపల్లిని పూల మాలలు వేసి శాలువలు కప్పి సన్మానించారు. నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**అక్షర విజేత:చిగురుమామిడి**చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎం.డి కుతుబుద్దిన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డితో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ఆపదలో అందుబాటులో ఉండే పథకం ఈ సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజక వర్గం లోని నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం రిలిఫ్ ఫండ్ మంజూరు చేపించడం లో రాష్ట్రం లోనే ముందు ఉన్నారన్నారు.అనంతరం సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిమట్ల జగన్, ఏం.డి.రసూల్ బండి పాపి రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన రెస్టారెంట్ లో అధిక ధరలకు విక్రయాలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాతవాహన రెస్టారెంట్ లో 20 రూపాయల వాటర్ బాటిల్ 40 రూపాయలకు విక్రయించడం జరుగుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



పోలీస్ కమిషనర్ ఆదేశాలు లెక్క చేయకుండా రాత్రి 11 వరకు ఇష్ట రాజ్యాంగంగా నడుపుతున్న రెస్టారెంట్లపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడం గమనర్హం. ఎన్ని కేసులు నమోదు చేసిన తీరు మర్చుకోని రెస్టారెంట్ యాజమాన్యంపై సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# జడ్పిహెచ్ఎస్ రుక్మాపూర్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహణ

**అంతరిక్ష జ్ఞానం పెంపొందించే విధంగా విద్యార్థులకు పోటీలు**

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు పసుపునూరి శ్రీధర్ విద్యార్థులతో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు చంద్రయాన్ -3,చంద్రునిపై ల్యాండ్ అయిన విధానాన్ని,మరియు శ్రీహరి కోటలోని ఇస్రో శాస్త్రవేత్తల పేరు ప్రఖ్యాతలు అంతర్జాతీయంగా మర్మోగడం, వారి కృషి,నైపుణ్యాన్ని విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థులకు జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కించుకుని విద్యార్థులకు వారికి అంతరిక్ష జ్ఞానం పెంపొందించే విధంగా వారికి క్విజ్ పోటీలు,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీవాణి,సముద్రాల అంజయ్య,సురేందర్, శారదా, మల్లికార్జున్, ఉమాదేవి, సి అర్ పి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీసీ ల రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఉంది

**అక్షర విజేత, మోర్తాడ్ :** బడుగు, బలహీన వర్గాల కోసం బీసీ ల రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఉందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బా గోని అశోక్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని బీసీ లు, విద్య ఉద్యోగ, రాజకీయ రంగాలలో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఎన్ని పార్టీలు వచ్చిన, ప్రభుత్వాలు ఎన్ని మారినా, బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చారని, ఈ స్వాతంత్ర దేశంలో స్వేచ్ఛను సైతం కల్పించారని, సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూ రావు పూలే, ఆశాను కొనసాగించడానికి ఈ రాజకీయ పార్టీ రాజకీయ పార్టీని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు అబ్బ గోని అశోక్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో పార్టీ నిర్మాణానికి ముఖ్య కారణం, అన్ని పార్టీలలో అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో, ప్రభుత్వాలలో పెద్దపీట వేస్తుందని, బీ.సీ.లకు, జనాభా ప్రతిపాదికల న్యాయం చేయలేకపోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో ఒక బీసీ నాయకుడు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఆత్మహత్యయత్నానికి సైతం పాల్పడడం నిదర్శనంగా నిలిచిందన్నారు. బీసీల పైన, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డిలో బీసీలకు డిక్లరేషన్ ఇచ్చిన మాట మేరకు, వరకు కట్టుబడి నెరవేర్చకపోవడం,



వెంటనే బీసీలకు ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టి బీసీలు, 90 శాతం పైగా ఉన్న ఈ దేశంలో, రాష్ట్రంలో బహుజనులు ఇంకా బానిసలుగానే ఉండే పరిస్థితి నెలకొందని, శాతం ఉన్న అగ్రవర్ణాలు, రోజు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారం చేలాయిస్తున్నారని అన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కోసం ఆమరణ దీక్ష చేపట్టారున్నారని, దీక్ష విజయవంతనికై ప్రతి ఒక బీ.సీ,బీసీ మహిళలు, ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, కదిలిదీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమం తర్వాత, అంతకంటే పెద్ద ఎత్తున రాబోయేది బీసీల ఉద్యమ మేనని అన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ రైతుల అందరికీ చేయాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**

**రెబ్బెన సహకార సంఘం పాలకవర్గాన్ని పూర్తిగా రద్దు చేయాలి**

**రైతు సహకార సంఘం అవకతవకలపై పూర్తి విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేసి. అవినీతికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని. రైతు సహకార సంఘం లో అవినీతికి పాల్పడిన అధికారులు పాలకవర్గం పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో రైతు వేదిక కార్యాలయం ముందు నిరాహార దీక్షా లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావడానికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కొర్రిల పేరుతో కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఇంకా 70% రైతులకురుణమాఫీ కాలేదని ప్రజలు తాము ఓట్లు వేసిన కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యేలను గల్లా పట్టి నిలదీయాలని తమ తరపున పోరాటం చేయాలని రైతులు అడగాలని రైతులందరికీ నిరుద్యోగులకు ఉద్యోగులకు మహిళలకు నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు రైతులందరికీ మొత్తం రూ.2 లక్షల రుణంమాఫీ చేసే వరకు బిజెపి వదిలిపెట్టబోదని రేబ్బన సహకార సంఘంలో పాలకవర్గ సభ్యులు అవినీతికి పాల్పడి అప్పులు తీసుకొని రైతులకు వారు తెలియకుండానే వారి పేరు మీద అప్పులను తీసుకొని మరియు చనిపోయిన రైతులను పేరుమీద లోను రెన్యువల్ చేసి రైతు రుణమాఫీలను కాజేయడం అదేవిధంగా అప్పులను క్లియర్ చేసిన ఇక్కడ అదేవిధంగా పెండింగ్ గా ఉండడంతో ఇతర బ్యాంకులలో లోన్లు మాఫీ కాక రైతులు తీవ్రంగా నష్టపోయారు రైతులను నట్టేట ముంచిర్రని రైతులకు రుణా మాఫీ అయ్యేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు ఒక్క రుణమాఫీ మాత్రమే కాదు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు జరపాలని ప్రజాస్వామ్యబద్ధంగా ఒక్కటై కాంగ్రెస్ 420 హామీలను ప్రజలూ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటాం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందే'ఖరీఫ్ సీజను దాటిపోతుందని రైతుబంధు ను కూడా వెంటనే ఇవ్వాలని రెబ్బెన సహకార సంఘంలో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్ జగన్నాథ ఓదెలు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్ వెలసి మోర్చ మండల అధ్యక్షులు డోంగిరి నందకిషోర్. గోలేటి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్. ఉపాధ్యక్షులు జటంగుల శ్రీశైలం. కుందారపు నాగేష్ వడ్లూరి లింగయ్య మస్కా లక్ష్మణ్. పోతురాజుల నారాయణ బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు



# పెళ్లిరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం.





**అక్షర విజేత, మధిర** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో గంధం గోపినాథ్ స్టెల్లా మొదటి పెళ్లి రోజు సందర్భంగా అమ్మ దుర్గ భవాని నాన్న కృష్ణయ్య తమ్ముడు ఆదిత్య అత్తయ్య కొర్లపాటి సుజాత మామయ్య కొర్లపాటి డ్యానిసన్ ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిలి ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన గోపీనాథ్ కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# పాపన్నపేటలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



**అక్షరవిజేత,పాపన్నపేట**మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారంజాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు చంద్రయాన్ గురించి అవగాహన కల్పించారు. అంతేకాకుండా అంతరిక్ష పరిశోధనలో భాగంగా భారతదేశం సాధించిన ప్రగతిని స్క్రీన్ ల సహాయంతో వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు . ఈ కార్యక్రమం నిర్వహణ తీరును పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ,యాదయ్య ,వేణుగోపాల్ రెడ్డి, మోహన్ రావు లు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థి ప్రశాంత్ హత్యను చేదించిన పోలీసులు

**మూడు గంటల్లో నిందితులను పట్టుకున్న డిసిపి సునీత రెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం**ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులుబాలాపూర్ వరుస హత్యలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న పోలీసులు,స్నేహితులలంతా కలిసి మద్యం సేవించి హత్య చేసినట్టు గుర్తింపు.బాలాపూర్ హత్య ను సవాలు గా తీసుకున్న డీసీపీ సునీతా రెడ్డి.మూడు గంటల్లో నిందితుల ను పట్టుకున్న డీసీపీ..మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించనున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రైతు పట్టాపాస్ బుక్ తనఖా లేకుండా రుణాలు

**పాపన్నపేట డిసిసిబి లో**
**రుణమాఫీ క్రింద రూ.5.50 కోట్ల రుణాలు మాఫీ**
**రూ.4.50 కోట్ల రుణాలు తిరిగి రైతులకు ఇచ్చాం**
**మేనేజర్ కిషన్ జాదవ్**



అక్షరవిజేత,పాపన్నపేటరైతు భూహక్కుల పట్టాదార్ పాస్ బుక్ లు తనఖా లేకుండానే రైతులకు రుణాలు ఇస్తామని పాపన్న పేట డీసిసిబి మేనేజర్ కిషన్ జాదవ్ వెల్లడించారు. శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లాడుతు రూ.1.60 లక్షల రుణం వరకు మోర్టిగేజ్ చేసుకో బోమన్నారు. కేవలం ధరణి చార్జి క్రియేషన్ చేసి రుణం ఇస్తామని చెప్పారు. అసైన్ మెంట్ భూములకు కూడా రుణాలు ఇస్తామని తెలిపారు. రైతు నేస్తం పథకం ద్వారా ఎకరానికి రూ.2 లక్షల రుణం ఇస్తామన్నారు. లాంగ్ టర్మ్ లోన్ క్రింద ఎకరానికి రూ.4 లక్షల చొప్పున పౌల్ట్రీ, డైరీ, షీప్ ఫామ్ లకు రుణాలు ఇస్తామని తెలిపారు. తమ బ్యాంకు పరిధిలో రూ.5.50 కోట్ల రుణాలు మాఫీ కాగా, ఇప్పటి వరకు రూ.4.50 కోట్లు తిరిగి రుణాలుగా ఇచ్చామన్నారు. మిగతా రైతులు వెంటనే బ్యాంక్ కు వచ్చి రుణాలు తీసు కోవాలని కోరారు. డిపాజిట్ ల పై ఇతర బ్యాంక్ ల కన్నా ఎక్కువ వడ్డీ ఇస్తా మన్నారు. ఏడేళ్ళ తర్వాత చీకోడ్ సొసైటీ పరిధి లో ఎల్ టీ లోన్ లు ఇచ్చినట్లు చెప్పారు. ఆయన వెంట చీకోడ్ సొసైటీ చైర్మన్ దత్త రాజ్,పాపన్నపేట వ్యవసాయ సహాకార సంఘం అధ్యక్షులు గునిశెట్టి మల్లేశం తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్, బిజేపీలో విలీనం కావడం అసాధ్యం?

**-సీఎం రేవంత్ రెడ్డి ఒక రొటేషన్ చక్రవర్తి**
**పార్టీని గెలిపించే వారినే రాష్ట్ర అధ్యక్షుడిగా? ఎంపిక చేయాలి**
**ఎంపీ ధర్మపురి అర్వింద్**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం అసాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఒక రొటేషన్ చక్రవర్తి అని, ఆయన మాటలకు చేతలకు పొంతన ఉండదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి రైతులను, ??మహిళలను మోసం చేసిందని ఆయన దుయ్యాబట్టారు. జిల్లాలో 2.55 లక్షల మంది రైతులు ఉంటే కేవలం 83వేల మంది రైతులకే రుణమాఫీ చేసారని, అంటే 30 శాతం మంది రైతులకే రుణమాఫీ చెల్లించాక ప్రభుత్వం ఇచ్చే రుణమాఫీ ఏమిటని ఆయన ప్రశ్నించారు. మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రుణమాఫీ చేసిన తీరు అభినందనీయమని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో రోజురోజుకీ అసహనం పెరుగుతుందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ లాగే రేవంత్ కూడా అబద్ధాలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి తలపెట్టిన రేపటి రైతు దీక్షను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



బిఆర్ఎస్, బీజేపీలో విలీనం అవటం ఎప్పటికి సాధ్యం కాదని ఎంపి అర్వింద్ అన్నారు. రాష్ట్రంలో బిజేపిలోకి, బిఆర్ఎస్ పార్టీని దగ్గరకి రానిచ్చే ప్రసక్తే లేదని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారని, కాబట్టి బిఆర్ఎస్ కాంగ్రెస్ లో విలీనం అయినట్లేనని అన్నారు. పార్టీని గెలిపించే వారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని, పార్టీ అభ్యర్థులను ??పార్టీని గెలిపించే వారినే రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని, భారతీయ జనతాపార్టీ సిద్ధాంతాలకు ??విలువలకు కట్టుబడి పార్టీని గెలిపించువారుని రాష్ట్ర బిజేపి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఎంపి అరవింద్ అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారం పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించే సత్తా ఉన్నవారికి నాయకత్వం భాధ్యతలను అప్పగించాలన్నారు.

# అక్షర విజేత కథనానికి స్పందన

**పోలీస్ స్టేషన్ లకు పైరవీకారులు ఎవరెవరు వస్తున్నారు**
**-దళారులా..? పార్టీ లీడర్లా..?**
**-పాత నేరస్తులే కేసులు సెటిల్ మెంట్ కు వస్తున్నారా**
**-కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ సబ్ డివిజన్ పీఎస్ లలో ఎస్బీ ఆరా**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పోలీస్ స్టేషన్ లలోనే అడ్డాలు, పైరవీల జోరు అనే కథనంతో అక్షర విజేతలో వచ్చిన కథనంపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ స్పందించారు. నిజామాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్ లలో ఎవరెవరు అడ్డాలు వేస్తున్నారు. దళారులా లేక పార్టీ లీడర్లా అని స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో ఆరా తీస్తున్నాట్లు సమాచారం. శుక్రవారం ఉదయం నుంచి నిజామాబాద్ నగరంలోని ఆరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ స్టేషన్ లకు ఎస్బీ అధికారులు వెళ్లి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ లలో ఎవరెవరు పైరవీకారులు వస్తున్నారు. చోటా మోటా లీడర్లా, పాత నేరస్తులా అని ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ లకు వచ్చే వారు ఉదయం వస్తున్నారా, సాయంత్రం వస్తున్నారా, వారు పైరవీలకే వస్తున్నారా, వారితో పోలీసు అధికారులకు గల సంబంధాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులతో వారికి ఎలాంటి దోస్తానా ఉంది, సిబ్బందితో ఎలాంటి కనెక్షన్ ఉందని వారు వివరాలు అడిగినట్లు తెలిసింది. పోలీస్ స్టేషన్ లలో సెటిల్ మెంట్లు చేసేందుకు రైటర్లు, డ్రైవర్లు, గన్ మెన్లు ఎవరు చొరవ తీసుకుంటారు, ఎవరి ద్వారా లావాదేవీలు జరుగుతాయని అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరికి బర్త్ డేలు నిర్వహిస్తారు, ఎవరెవరు పైరవీకారులు వచ్చి అధికారులతో మంతనాలు జరుపుతారో, ఏయే అధికారులకు సొంత పనుల కోసం ఊళ్ళకు వెళ్లే వారికి కారును సమకూరుస్తున్నారో క్లుప్తంగా వివరాలను సేకరించారు. సంబంధిత నివేదికను కమిషనర్ కు స్పెషల్ బ్రాంచ్ అధికారులు అందజేయనున్నారు. దీనిపై ఆయన చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. మొదటిసారిగా పోలీస్ స్టేషన్ లలో జరుగుతున్న సెటిల్ మెంట్లు, పైరవీలపై పోలీసు బాసు స్పందించడం పోలీసు అధికారులకు మింగుడు పడలేదు. కొందరు ఏళ్ళుగా స్టేషన్ లలో ఉండగా, నిన్నమొన్న బదిలీ అయిన వారు కూడా ఉండడంతో ఎవరి విషయంలో విచారణ జరుగుతుందో తెలియక పోలీసుల్లో అయోమయం నెలకొంది.

# అర్సపల్లి లో ఫ్రైడే డ్రై డే హాజరైన మున్సిపల్ కమిషనర్

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ శుక్రవారం అర్సపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో డ్రై డే, ఫ్రై డే కార్యక్రమంలో హాజరయ్యారు. ప్రతి ఇంటిలో మంచినీరు పాత్రలలో నిల్వ ఉంచరాదని తెలిపారు. డెంగ్యూ వచ్చిన వారి ఇంటిని పరిసరాలను సందర్శించారు. ఆ ప్రాంతంలో జ్వర సర్వే చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ సామ్రాట్ యాదవ్, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.




# పసుపుతో అమ్మవారి అద్భుత రూపం

**భక్తితో చిత్రించిన రామకోటి రామరాజు**



అక్షర విజేత గజ్వేల్: శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అమ్మ వారి చిత్రాన్ని పసుపు ఉపయోగించి అద్భుతంగా చిత్రాన్ని రూపొందించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ వారికి పసుపు అంటే చాలా ఇష్టం. అందుకే పసుపును మాత్రమే ఉపయోగించి అమ్మవారి చిత్రాన్ని చిత్రించానన్నారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు.

# వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలకు సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు అధికంగా పండాలని అన్నారు. తెలంగాణ రైతన్నలకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తానన్నా హామీ నేరవెర్చేల కాంగ్రెస్ నాయకులకు, సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి కల్పించాలని ఏడుకొండల స్వామిని వేడుకోవడం జరిగిందన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నిజామాబాద్ పార్లమమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ప్రభారి హెూదాలో ఏర్పాటు చేసిన 9 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని, రానున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్, రాజ్యసభ సభ్యులు మరట్వాడ ప్రభారీ భాగవత్ జీ కరాడ్, మరట్వాడ విభాగ సంఘటన మంత్రి సంజయ్ కౌడ్గే, మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రతాప్ రావు పాటిల్ చిక్లీకర్, శ్రీ రామ్ పాటిల్ రాథోళీకర్, దేవిదాస్ రాథోడ్, నాందేడ్ దక్షిణ, ఉత్తర జిల్లాల అధ్యక్షులు సంతుల్ రావ్ హంబరడే, కిషోర్ దేశ్ ముఖ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పూనమ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ (రెవెన్యూ) అధికారులను ఆదేశించారు.**

అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి శుక్రవారం స్థానిక సోఫీనగర్ లోని సోన్, నిర్మల్ కేజీబీవీలను తనిఖీ చేశారు.



ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తున్న సన్నబియ్యం, ఇతర వంట సామాగ్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. వంటగది, స్టోర్ రూమ్ ను పరిశీలించి బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. వంటకు నాణ్యమైన వస్తువులను మాత్రమే వాడాలని, సన్న బియ్యం, వంట సామాగ్రికి సంబంధించి రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మాధ్యాహ్న భోజనం చేసారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, నిరంతరం పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 30న హెచ్.సి.ఎల్, టెక్ బి లో మెగా ఉద్యోగ మేళా

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : 2023-2024 విద్య సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు హెచ్.సి.ఎల్, టెక్ బి కంపనీ ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్, కంపెని ప్రతినిధి ఆర్.రాజేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ మేళా ను ఈ నెల 30వ తేది శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిజామాబాద్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వొకేషనల్ గ్రూపుల విద్యార్థులు, సీఈసి, హెచ్ఈసి, బైపిసీ, ఎంపీసీ గ్రూపులలో 75 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల లో చదివిన అభ్యర్థులు అందరు అర్హులని తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి పాస్ సర్టిఫికెట్, ఇంటర్మీడియట్ పాస్ అయిన ఆన్ లైన్ మేమో సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఒక ఫోటో లతో ఒరిజినల్ తో పాటు, జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని కోరారు.

## మోసాల ముఠా అరెస్టు

రాచకొండ: అమాయక ప్రజలను మోసం చేస్తూ కోట్లు గడిస్తున్న ఆరుగురు రు ముఠా సభ్యులు కీసర, మల్కాజ్ గిరి ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేసారు. రాచకొండ పీసీ సుధీర్ బాబు కేసు వివరాలు వెల్లడించారు. ?? తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు చేసామని అన్నారు. ??తెలంగాణ ప్రభుత్వ సలహా దారుడు వెం నరేందర్ రెడ్డి పేరుతో ముఠా మోసాలకు పాల్పడుతుంది. సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అవుతూ మోసాలకు పాల్పడుతున్నారు ముఠా సభ్యులు. 2021 సంవత్సరంలో ఏ 1 సురేందర్ రెడ్డి క్రికెట్ బెట్టింగ్ లో నేరడ్ మెట్ పీస్ లో అరెస్ట్ అయిన వ్యక్తి. నిందితుల వద్ద నుండి ఒక లక్ష 97 వెలు రూపాయలు నగదు, 8 మొబైల్స్ ఫోన్స్, డూప్లికేట్ ఆర్డీవో కీసర స్టాంప్స్, మరియు ఫేక్ డబుల్ బెడ్రూం అలాట్మెంట్స్ కాపిస్ 98 పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 2022 సంవత్సరంలో నుండి మొదలైన డబుల్ బెడ్స్ రూమ్ మోసాలు. దాదాపుగా 107 మంది నుండి ఒక కోటి 4 లక్షల రూపాయలు ముఠా సభ్యులు వసూలు చేసారు. ??ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈఅఎ) లో ఉద్యోగాలు ఇప్పిస్తామని 18.5 లక్షల రూపాయలు వసూలు. చేశారని, సిపి సుదీర్ బాబు తెలిపారు. .

# ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**- జిల్లాలో రూ. 91.30 కోట్లతో**

**1407 పనులకు గ్రామ సభల్లో ఆమోదం**

**- జిల్లా వ్యాప్తంగా 700 గ్రామ సభల నిర్వహణ గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా గ్రామ సభల నిర్వహణ-**

**జిల్లా కలెక్టర్: జిల్లా ఎమ్మెల్యేలు**

అక్షర విజేత, చిత్తూరు బ్యూరో గ్రామాల సమగ్రాభివృద్ధి మరియు స్వయం సమృద్దే ధ్యేయంగా రాష్ట్ర గ్రామ సభల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. 2024- 25 ఆర్థికసంవత్సరానికి గ్రామంలో చేపట్టాల్సిన పనుల గుర్తింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23, 2024న 13,326 గ్రామపంచాయతీల్లో గ్రామ సభలను నిర్వహించాలని నిర్ణయించడంలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లాలో 700 గ్రామ సభలు జరిగాయి. జిల్లాలో రూ. 91.30 కోట్లతో 1407 పనులకు గ్రామ సభల్లో ఆమోదం తెలపడం జరిగిందని దీనితో పాటు ఉపాదిహామీ పథకం కింద గుర్తించిన పనులకు ఆమోదం తెలపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారులిఈ గ్రామ సభలలో ఉపాధి హామీ కూలీల హక్కులు, రాజీలేని అంశాలు, ఉపాధి హామీలో చేపట్టే పనులు, సామాజిక తనిఖీ ప్రాముఖ్యత తదితర విషయాల పట్ల గ్రామీణులకు అవగాహన కల్పించి, తద్వారా నాణ్యమైన పనుల ప్రణాళికలను రూపొందించడం జరిగింది. ఈ గ్రామ సభలలో భాగంగా మరుగుదొడ్లు, విద్యుత్, కుళాయి, వంటగ్యాస్ కనెక్షన్లు, మురుగునీరు-ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంటు రహదారులు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మండల కేంద్రాలకు లింక్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణం. ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాలు, పశువుల పెంపకం, షెడ్ల నిర్మాణానికి సహకారం.జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ పంచాయతీలు అత్యంత కీలకం. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలు పరిచినప్పుడే గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణ గ్రామ పంచాయతీ అమలులో భాగంగా గృహ అవసరాల కల్పనలో భాగంగా విద్యుత్ కనెక్షన్, కుళాయి ఏర్పాటు, మరుగుదొడ్డి సదుపాయం, ఎల్ పి జి గ్యాస్ సదుపాయాలను గ్రామ పంచాయతీలోని అన్ని కుటుంబాలకు అందించాలి. సాధారణ సదుపాయాల మెరుగుదలలో భాగంగా నీటి సరఫరా పథకం, డ్రైనేజ్ సదుపాయం, ద్రవ వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి సేవలను అందించాలి. మెరుగైన అనుసంధాన రోడ్లలో భాగంగా ప్రతి గ్రామం నుంచి మార్కెట్, పట్టణాలకు వెళ్లేందుకు గ్రామ పంచాయతీ, పంచాయతీ రాజ్ లింక్ రోడ్లు నిర్మాణం, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుస్థిర గ్రామీణ జీవన పరిస్థితులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు, నీటి సంరక్షణ పనులు, పండ్ల తోటలు, మల్బరీ తోటలను అభివృద్ధి, అలాగే పశువుల షెడ్లు నిర్మాణం తదితర అంశాలపై గ్రామ సభలలో చర్చించడం జరిగింది.

జిల్లాలో నేడు జరిగిన గ్రామ సభలలో భాగంగా..



1. కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండల పరిదిలో పి బి వాడలో, కుప్పం రూరల్ పైపాళ్యం, వెండుగం పల్లి గ్రామ సభలలో పాల్గొన్న ఎం ఎల్ సి డా.కంచర్ల శ్రీకాంత్.
2. చిత్తూరు నియోజక వర్గానికి సంబందించి తుమ్మి%శీ%దపాళెం (చిత్తూరు రూరల్), గుడిపాల మండలం ఏ ఎల్ పురం, బసవపల్లి గ్రామ సభలలో పాల్గొన్న చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్.
3. జి డి నెల్లూరు నియోజకవర్గానికి సంబందించి ఎస్ ఆర్ పురం ముడికుప్పం, కార్వేటి నగరం గ్రామ సభలలో పాల్గొన్న జి డి నెల్లూరు శాసన సభ్యులు డా. థామస్
4. పూతలపట్టు నియోజక వర్గానికి సంబందించి తవణం పల్లి మండలం కానిపాకపట్నం, బంగారుపాళ్యం మండలం నలగాం పల్లి గ్రామ సభలలో పాల్గొన్న పూతలపట్టు శాసన సభ్యులు కె మురళి మోహన్
5. పలమనేరు నియోజకవర్గానికి సంబందించి వి.కోట మండలం, బొడిగుట్లపల్లి పంచాయితీ గ్రామ సభలలో పాల్గొన్న పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి
6. నగరి నియోజకవర్గానికి సంబందించి తిరుపతి జిల్లా వడమాల పేట గ్రామ పంచాయతీ మరియు పుత్తూరు రూరల్ మండలం, గోపాలకృష్ణా పురం గ్రామ సభలలో నగరి శాసన సభ్యులు గాలి భానుప్రకాశ్ పాల్గొన్నారు.

డ్వామా పి డి ఎన్.రాజశేఖర్ పెద్ద కాల్వ పంచాయతీ, గంగాధర నెల్లూరు మండలం నందు, ముత్తుకూరు పంచాయతీ,చిత్తూరు మండలం నందు, బండపల్లె పంచాయతీ, పూతలపట్టు మండలం నందు పాల్గొని ఉపాది హామీ పథకం లో జరుగుతున్నటువంటి పనులను గురించి వివరించడం జరిగింది. జిల్లాలో జరిగిన గ్రామ సభలకు ఎం పి డి ఓ లు, పంచయాతీ సెక్రెటరీ, సర్పంచ్, తదితరులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావడం జరిగింది.

1. జిల్లాలో గ్రామ పంచాయతీలు-700
2. ఉపాధి జాబ్ కార్డులు-2,55,153
3. వేతనదారులు-4,56,043
4. పనులకు హాజరవుతున్నవారు-1,55,632
5. ఈ ఏడాది ఇంతవరకు జరిగిన చెల్లింపులు-12,764.17 లక్షలు
6. వేతనాలు-9,471.13 లక్షలు
7. మెటీరియల్ చెల్లింపులు-3,293.04 లక్షలు
8. వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు-1,271
9. సగటు వేతనం-%=o.252.66

## బహిరంగ చర్చకు సిద్ధమా

**రసమయికి కాంగ్రెస్ నేతల సవాల్**

అక్షర విజేత, మానకొండూరు:

మానకొండూరు శాసనసభ్యునిపై చేసిన ఆరోపణలను నిరూపించేందుకు బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాలు విసిరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్, పార్టీ ముఖ్య నాయకులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పై చేసిన ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.



తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ..రసమయి అనుచిత వ్యాఖ్యలు ఆక్షేపణీయమన్నారు. కవ్వంపల్లిపై చేసిన ఆరోపణలను నిరూపించడానికి అల్గునూరు చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డులు, రుణమాఫీలపై ఆరోపణలను నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కష్టకాలంలో కూడా రుణమాఫీ అమలు చేయగలిగిందన్నారు. పార్టీ జిల్లా నాయకుడు అలువాల కోటి మాట్లాడుతూ..పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు తెల్లరేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేకపోయారని రసమయిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దద్దమ్మలు విమర్శలకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. అందుకే మానకొండూరు నియోజకవర్గ ప్రజలు రసమయి బాలకిషన్ ను తన్ని తరిమేశారని ఆయన విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్ మాట్లాడుతూ..బీజేపీలో విలీనమవనున్న వేళ బీఆర్ఎస్ నేతలు ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. అవినీతిలో కూరుకుపోయిన రసమయి బాలకిషన్ కు అవినీతి గురించి మాట్లాడేందుకు నైతిక హక్కులేదన్నారు. ఇక ముందు కవ్వంపల్లి కుటుంబంపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. అధికారం అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపాదించిన ఆస్తులను బట్ట బయలు చేసి పేద ప్రజలకు పంచే సమయం త్వరలోనే ఆసన్నం కాబోతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, బస్వయ్యగౌడ్ ముస్కు ఉపేందర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, మానకొండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, మాచర్ల అంజయ్య, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, కొండల్ రావు, ఆసిక్ పాషా, చింతల లక్ష్మారెడ్డి, బండారు రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, చెన్నబోయిన రవి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, వంగల కిషన్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గుంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 14 టన్నుల నల్లబెల్లం పట్టివేత

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి. నిర్మల్ జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్.**

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశామేరకు



మరియు నిర్మల్ జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్ ఆధ్వర్యంలో నల్లబెల్లం మరియు పటికను గుడుంబా తయారి దారులకు సరఫరా చేస్తుండగా మామడ మండలం కనకపూర్ శివారులో ఖానాపూర్ కి చెందిన అజార్, ఫిరోజ్ లను తయారుదారి అయిన సునీత ను అదుపులోకి తీసుకొని ఒక ఐచర్ వ్యాను నూ సుమారు 14 టన్నుల నల్లబెల్లం , 40 కిలోల పటిక మరియు 7 లీటరు ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ సీఐ లు గంగారెడ్డి, అక్బర్ మరియు సిబ్బంది ఇంతియాజ్ రవి అశ్వక్ సాయిప్రసాద్ సందీప్ జమీర్ ఈశ్వర్ అరవింద్ మరియు విజయశ్రీ పాల్గొన్నారు. ఎవరైనా గుడుంబా తాయారు చేసిన విక్రయించిన మరియు నల్లబెల్లం పటిక సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు.

## గ్రామంలో కుక్కల బెడద ఒకే రోజు ఇద్దరిపై దాడి

**గల్లీ గల్లీలో కుక్కల స్వైర విహారం**



**అక్షర విజేత గజ్వేల్ :**వీధి కుక్కలు గ్రామాల్లో రోజురోజుకు విజృంభిస్తూ ప్రజలపై దాడులు చేస్తూ గాయాలపాలు చేస్తున్నాయి. కాగామర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కుక్కల బెడద తో శుక్రవారం రోజున పాములపర్తి గ్రామపంచాయతీ సమీపంలో పలువురిని వీధి కుక్కలు కరిచి గాయపరిచాయి. గ్రామాలలో ఇంటి నుండి బయటకు రావాలంటే చిన్నారులు, ఒంటరి మహిళలు భయపడుతున్న వైనం. ప్రతి గల్లీలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలపైన దాడి చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నుండి బయటకు రావాలంటే చిన్నారులు వృద్ధులు జంకుతున్నామని గ్రామంలో కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతున్నాయని గతంలో అధికారులకు గ్రామస్తులు ఈ విషయం గురించి విన్నపించిన ఎలాంటి చర్య తీసుకోలేదని, దయచేసి ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సుంకులమ్మ దేవి ఆలయానికి భారీ విరాళం

**అక్షరవిజేత, పెబ్బేరు:**పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని సుంకులమ్మ దేవి ఆలయ నిర్మాణం జరుగుచున్నది. ఆలయ ఆవరణలో షెడ్ నిర్మాణముకొరకై కృష్ణయ్యశెట్టి, రామేశ్వర్ రెడ్డిలు తమవంతుగా లక్ష రూపాయలు ఇస్తామని ముందు ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం రోజు అట్టి డబ్బును కమిటీ వారికి సకాలంలో ఇచ్చి షెడ్ నిర్మాణానికి సహకరించారు. వీరికి గ్రామ ప్రజలు మరియు కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఆ సుంకులమ్మ తల్లి ఆశీస్సులు వీరిరువురి కుటుంబాలపై ఎల్లవేళల ఉండాలని కోరుకున్నారు.



## సిబ్బంది క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ అదే స్ఫూర్తిని నిజ జీవితంలో అలవర్చుకోవాలి.

**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో**

**జిల్లా స్థాయి నిర్మల్ టైగర్స్ ట్రోఫీ - 2024 క్రికెట్ పోటీలు.**

**పోలీసు క్రికెట్ పోటీలను ప్రారంభించిన**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**శుక్రవారం రోజున నిర్మల్ టైగర్స్ ట్రోఫీ 2024.**

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** జిల్లాలో ఉన్నటువంటి అయిదు పోలీస్ సర్కిల్స్ ఐదు టీములుగాను, నిర్మల్ టౌన్ ఒక టీం గాను హెడ్క్వార్టర్స్ ఒక టీం గాను జిల్లా పోలీస్ తో పాటు పనిచేస్తున్న రెండు బెటాలియన్స్ రెండు టీములుగాను మొత్తం జిల్లా పోలీసు యంత్రాంగాన్ని పది టీములుగా విభజించటం జరిగింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. ఎస్పి మొదటి బంతి నీ ఆది ఆటగాళ్లను ఉత్తేజ పరిచారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్మల్ టౌన్ టీం మరియు భైంసా టౌన్ టీం క్రికెట్ ఆడటం జరిగింది. ఈ



సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీసు సిబ్బంది ఎప్పుడు శాంతి భద్రతల పనుల్లో బీజీ గా ఉంటారు, కాబట్టి వారి మానసిక ఉల్లాసాన్ని పెంపొందించటానికి ఈ క్రికెట్ టోర్నమెంట్ నీ అవినాష్ కూర్. డి. ఎస్పి గంగారెడ్డి లు ఏర్పాటు చేయటం జరిగింది. ఎస్పీ వెంట అవినాష్ కుమార్. డీఎస్పీ గంగా రెడ్డి. జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, అర్ .ఐ లు ,ఎస్ఐ లు, అర్. ఎస్ఐ లు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సాంకేతికతలకు సౌకర్యంగా ఎలక్ట్రానిక్, ఇంటెలిజెన్స్ ఎనేబుల్ వ్యవస్థ.

**కాలుష్యం లేని సంస్థలకు అన్ని విధాలా సహకారం.**

**ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ కేంద్రాన్ని**

**ప్రారంభించిన రాష్ట్ర ఐ.టి.మంత్రి శ్రీధర్ బాబు.**

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:**శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకాలాన్ నందు ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్, హైదరాబాద్‌లో తన అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాన్ని రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,,,దేశంలో 7 రాష్ట్రాలలో 10 పట్టణాలలో కేన్స్ టెక్నాలజీ సంస్థ విస్తరించి ఉందని, ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటు చేయడం శుభసూచకమని, 2018 కోట్ల పెట్టుబడితో హై-ప్రెసిషన్ ఎలక్ట్రానిక్ అసెంబ్లీ, 3డీ ఆప్టికల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్ అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు, లీడ్-ఫ్రీ/ ఆర్వో హెచ్ ఎస్.-కంప్లైంట్ ప్రాసెస్‌లతో సహా తాజా తయారీ సాంకేతికతలను సౌకర్యం కలిగి ఉంటుదని అన్నారు. ఈ ఎలక్ట్రానిక్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతములోని రెండు వేల మంది యువతి యువకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశములో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యాజమాన్యాని కోరారు. ఇటీవలే ప్రభుత్వం



ప్రతిష్టత్మకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయుటకు పనులు ప్రారంభించిందని, దీనితో 4వ పట్టణంగా ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, త్వరలో హైదరాబాదుకు మరొక తలమణికంగా రీజనల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. స్థానిక శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ,,,ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ సంస్థను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇక్కడి వారి అదృష్టమని అన్నారు. ఇలాంటి కాలుష్యం లేని సంస్థలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, కేన్స్ టెక్నాలజీ సంస్థ ఛైర్మన్ సబిత రమేష్, ఎండి రమేష్ కణ్ణన్, సీఈఓ రఘు పాణికర్, రాష్ట్ర మౌలిక, పారిశ్రామిక కల్పన సంస్థ వైస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపిపి నిరంజన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇతర ప్రముఖ ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, ముఖ్య భాగస్వాములు పాల్గొన్నారు...

## ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**అక్షర విజేత నర్సంపేట/**నాబార్డు వారి సహకారంతో డీసీసీ బ్యాంకు వరంగల్ అధ్వర్యంలో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల గోదాములను కమ్మపల్లి, ఇటుకాలపల్లి నందు పీఏసీఎస్ ప్రధాన కార్యాలయం నర్సంపేట లో పిఏసిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి అధ్యక్షతన నూతన షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమానికి గోదాముల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట శాసన సభ్యులు. దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రారాంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఏసీఎస్ వారు నిర్మించిన గోదాముల వల్ల రైతులకు సకాలంలో ఎరువుల బస్తాలు అందించడం ధాన్యం నిలువ చేసుకునుటకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార అధికారి శ్రీమతి ఎం నీరజ ఆడిటు అఫిసర్ మనోహర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ తోట శ్రీనివాస్ అదేవిధంగా నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవిందర్ రావు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీ బత్తిని రాజేందర్ నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ పీఏసీఎస్ సంఘ ఉపాధ్యక్షులు మెర్గు శ్రీనివాస్ గౌడ్ పాలక వర్గ సభ్యులు పాల్వాయి రాము, దొంగల వెంకటమ్మ, బానోతు లక్ష్మణ్, మోరాల మోహన్ రెడ్డి, బైరి జనార్ధన్ రెడ్డి , గుజ్జుల మాధవ రెడ్డి , పెసరు సాంబరాజ్యం, మిట్టగడుపుల సుప్రజ, కోమాండ్ల రాజిరెడ్డి, దర్గూరి తిరుపతి, దామెర రవిందర్ సంఘ సీఈఓ తడక రాజు మరియు సిబ్బంది జక్కుల మధు, మండల బోంధ్యాలు, దండు కిరణ్, మాదాసి యామిని, బొల్ల సతీష్ సంఘ మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు వివిధ గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కుల్సుంపురా లో రోడ్డు ప్రమాదం

**కూతురు మృతి..తండ్రికి తీవ్రగాయాలు**

**హైదరాబాద్** కులుసం పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పురానా పూల్ వైపు నుండి జియాగూడ వెళ్తుండగా 100 ఫీట్ రోడ్డు వద్ద వేగంగా వచ్చిన డీసీఎం చేతక్ పై వెళ్తున్న తండ్రి కూతురును ఢీకొనడంతో కూతురు నౌషిన్ అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు మరియు పోలీసులు చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి గల కారణాలు పరిశీలిస్తున్నారు. నోషిన్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పలు పరిశ్రమాల ప్రతినిధులతో సమావేశం

**టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు రామకృష్ణుడు.**



**అక్షర విజేత కోటనందూరు.** తీరప్రాంత పారిశ్రామికీకరణకు ప్రణాళికలు సిద్దం చేసిన తెలుగు దేశం పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆదిశగా వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తున్నారు.ఓవైపు పెట్టుబడులు అన్వేషణలో ఉన్న ఆయన పరిశ్రమల ఏర్పాటునుస్వాగతిస్తున్నారు.పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టిన యనమల రామకృష్ణుడు ప్రమాద ఘంటికలు మోగించే పరిశ్రమలువెనక్కి వెళ్లవల్సిందేనని ఘంటాపధంగా చెబుతున్నారు.ఇవాళ తేటగుంటక్యాంప్ కార్యాలయంలో దివీస్,అరబిందో తో పాటు పలు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైన రామకృష్ణుడు కాలుష్య నియంత్రణ, రైతులకు పరిహారం, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ఖచ్చితంగా పాటించాల్సిందేననిసుస్పష్టం చేసారు.పరిశ్రమలు కావాల్సిందే...ఇదే సమయంలో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టలేమని,మానవాళి మనుగడకు ముప్పు తెచ్చే పరిశ్రమలను సాగనంపుతామని పేర్కొన్నారు.పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వేత్తలు కోరుకునే మౌళిక సదుపాయాల కల్పిస్తామని అంతేగాని పర్యావరణానికి విఘాతం కలగకుండా పోల్యూషన్ నియంత్రణ నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాల్సిందేనని యనమల కంపెనీల ప్రతినిధులకు నిర్మోహమాటంగా చెప్పారు.అన్నింటికన్నా సేఫ్టీ అవసరమని, రియాక్టర్ల పేలుళ్లు వంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని హితవు పలికిన యనమల, ఇలాంటి విషయాల్లో అలసత్వం చూపితే ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు.అవసరమైతేఫ్యాక్టరీల ఎత్తివేతకు వెనుకడుగు వేసేదీలేదన్నారు.సముద్ర జలాలు పరిశ్రమల వ్యర్థాల వల్ల కలుషితమవుతున్నాయని ఆందోళన వెలిబుచ్చిన రామకృష్ణుడు ఇప్పటికే మత్స్య సంపద తగ్గిపోయిందని ఫలితంగా గంగ పుత్రులు ఒడిషా వలస బాట పట్టారని ఆందోళన,ఆవేదన వ్యక్తం చేశారు.అందుచేతనే ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుని ఎయిర్,సోయల్,వాటర్ పోల్యూషన్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.తొండంగి తీర ప్రాంత అభివృద్ధి పరిశ్రమల యజమానులదేనని స్పష్టం చేసిన యనమల అప్పట్లో 250 కోట్లకు సేకరించిన భూముల విలువ ఇప్పుడు 3500 కోట్లకు దాటిందనిగుర్తు చేసిన రామకృష్ణుడు అర్హులైన రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని,భద్రత, మరియు కాలుష్య నియంత్రణ చర్యలు నెల రోజుల్లో తాను సూచించిన నిబంధనలు అన్ని అమలు చేయాల్సిందేనని, లేదంటే పరిశ్రమ నిర్వహణ ముందుకు వెళ్ళదని హెచ్చరించారు.సీఎస్ నిధులతోతీరప్రాంత రోడ్లను అభివృద్ధి పర్చాలన్నారు

# పెబ్బేరు అంబేద్కర్ నగర్ లో ఫ్రైడే డ్రైడే

**అక్షరవిజేత,పెబ్బేరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెబ్బేరు పట్టణ పరిధిలోని ఒకటవ వార్డు అంబేద్కర్ నగర్ లో డ్రైడే ఫ్రైడే మరియు సీజనల్ వ్యాదుల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయినాథ్ మాట్లాడుతూ దోమలు గుడ్లుపెట్టకుండా,నీళ్ళు నిలువ ఉండకుండా చూసుకుంటూ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షకాలం దృష్ట్యా డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి ప్రాణాంతక విషజ్వరాలు వచ్చే అవకాశం ఉన్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం వనమహోత్సవం సందర్భంగా వార్డు ప్రజలకు పూల,పళ్ల మొక్కలను పంచి,మొక్కలను తీసుకోవడమే కాకుండా వాటిని నాటి పెంచే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అదిశేషు,మేనేజర్ గణేష్ బాబు,అసిస్టంట్ ఇంజనీర్ చంద్ర శేఖర్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరినాథ్ రెడ్డి,జూనియర్ అసిస్టంట్ భూరణ్ ,హెల్త్ అసిస్టంట్ రాజశేఖర్,వార్డు ఆఫీసర్ లు ఉమావతి,శిరీష,రాములమ్మ,రుక్మిణీ, బాలీశ్వరమ్మ,సునీత,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, ఏఎన్ఎమ్ లు,ఆశవర్కర్లు,పట్టణ ప్రజాప్రతినిధులు,ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా జర్నలిస్టుపై దాడిని ఖండించిన పెబ్బేర్ ప్రెస్ క్లబ్

**-పునరావృతం కాకుండా ప్రభుత్వమే చూడాలి:అధ్యక్షుడు బాలవర్ధన్**

**అక్షర విజేత,పెబ్బేరు:** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలోవార్తలు కవరేజ్ చేస్తున్న మహిళా జర్నలిస్ట్ సరిత,విజయరెడ్డి లపై జరిగిన దాడిని పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే వారిని గొంతు నొక్కడం సరికాదని,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే మీడియా జర్నలిస్టులపై దాడి చేయడం సరికాదని,వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బాలరాజు,ప్రధాన కార్యదర్శి పరుశరాములు,ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్,జర్నలిస్టులు కెఎమ్ భాష,నాగరాములు,రమేష్,రాము,ఎద్దుల రాము తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి ప్రశాంత్ దారుణ హత్య

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న విద్యార్థి ప్రశాంత్ (21) నాదర్ గూల్ లోని (ఎంవిఎస్ఆర్) ఇంజనీరింగ్ కళాశాలలో బీ, టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం పరిక్ష పూర్తి అయిన అనంతరం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇద్దరు స్నేహితులతో కలిసి బాలాపూర్ గణేష్ చౌక్ సమీపంలోని మంది 37 అరేబియన్ రెస్టారెంట్ వద్ద పాన్ షాప్ కి వచ్చి సిగరెట్ తీసుకుంటుండగా ఇంతలో ఇద్దరు గుర్తు తెలియని దుండగులు కత్తులతో అతనిపై అకస్మాత్తుగా దాడి చేసి కడుపు, చాతి పైన విచక్షణ రహితంగా పొడిచి పారిపోయారు. తీవ్ర రక్తస్రావమై ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనానికి స్థలానికి చేరుకున్న మహేశ్వరం డిసీపీ సునీత రెడ్డి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాపూర్ ఇన్స్పెక్టర్ భూపతి మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



డీసీపీ సునీత రెడ్డి మాట్లాడుతూ.... క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ను రప్పించి వివరాలు సేకరించామన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితులు ఇంకా పట్టు పడలేదు. వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ప్రేమ విషయంలోనే యువకుడ్ని హత్య చేసి ఉండవచ్చని పలువురు అనుమానిస్తున్నారు.

# ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నియమకం

**అక్షర విజేత కోటనందూరు.** తుని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ప్రభుత్వం నామినేట్ చేసింది. ఎమ్మెల్యే ఎమ్మెల్యే యనమల దివ్య అధ్యక్షతన 12 మంది సభ్యులతో కూడిన అభివృద్ధి కమిటీ కొలువు దీరనుంది.ఈ కమిటీ ఛైర్పర్సన్ గా ఎమ్మెల్యే యనమల దివ్య, సభ్యురాలుగా కాకినాడ ఎంపి ఉదయ్ శ్రీనివాస్,చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అద్యక్షుడు తటవర్తి రాజా, డాక్టర్ విజయ్,జిచిన్నారావు, పెద్దాపురం ఆర్డీవో సీతా రామారావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న,పూడి సత్యవేణి,ఏపీ ఎంఎస్ఐడిసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రత్నరాజు, మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటరావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిది డాక్టర్ సుబ్బారావు ఎడిషినల్ డిఎం అండ్ హెచ్ లోడాక్టర్ రమేష్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు శుక్రవారం జారీ చేసింది.నూతన కమిటీని అబినందించిన పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఎంపి, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఆసుపత్రి అభివృద్ధికి కమిటీ కృషి చేయాలని కోరారు.



# మహేశ్వరం మండల కేంద్రలో రైతు నిరసన దీక్ష



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం అంబెద్కర్ చౌరస్థలో జరిగిన రైతు దీక్షలో ఆంక్షలుబిలేకుండా రైతులందరికీ ఋణ మాఫీ చేయ్యాలని.రైతులకు మద్దతుగా ధర్నాకు కదం తొక్కిన బిఆర్ఎస్ శ్రేణులు.రాష్ట్రంలో 40శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ కాలేదు అని సి.ఎం. రుణ మాఫీ పూర్తయిందని చెబుతుంటే మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని బిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వమును హెచ్చరిస్తూ అందరికీ వెంటనే రుణ మాఫీ చేయ్యాలని అప్పటిదాక ప్రభుత్వంపై పోరాటం ఆగదని నినాదాలు చేశారు.బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి కేవలం 18వేల కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కాబట్టి ధర్నా ద్వారా ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని కోరారు.ధర్నా అనంతరం వినతి పత్రాన్ని ఎమ్మార్వో గారికి అందజేసిన బిఆర్ఎస్ శ్రేణులు,కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన మండలంలోని గంగాపూర్ వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగింది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించగా రెండు ట్రాక్టర్ల లో ఇసుక తరలిస్తూ పట్టుబడగా కేసు లు నమోదు చేసినట్లు రెబ్బన ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు మండలంలో అక్రమంగా వాగుల నుండి ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## చేర్యాల పిఏసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్ చేతుల మీదుగా యూరియా పంపిణీ

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పిఏసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో తపస్పల్లి, పోసన్నపల్లి గురువన్న పేట గ్రామాలకి శు



క్రవారం రోజున లారీలో 560 బస్తాల యూరియాను పంపించగా ఈ మూడు గ్రామాలకు చెందిన రైతులు ఒక బస్తా యూరియా రేటు 280 రూపాయలు చొప్పున చెల్లించి మొత్తంగా 460 బస్తాల యూరియా తీసుకోవడం జరిగింది. మనం అడిగిన వెంబడే మన ఊరికి యూరియా పంపించి మన రైతులకు సహాయపడ్డ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్ కి మన గ్రామ రైతుల తరపున ధన్యవాదాలు ఇలాగే మన రైతులకు ముందు ముందు కూడా పంటలకు పిఅవసరమున్నప్పుడు ఎరువులు పంపించి రైతులకు సహాయం అందించాలని కోరుకుంటున్నాం.

## జెడ్పి సీఈవో ఆకస్మిక తనిఖీ



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**మెదక్ జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను, ప్రజా పాలన హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా బేగం, సీనియర్ అసిస్టెంట్ కాశీరాం తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల స్వైరవిహారం 4 మందిపై దాడి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–కొమురం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి టౌన్షిప్ లోని మరియు గోలేటీ పరిసర గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది గోలేటి విలేజ్ లో నిన్న మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ముగ్గురు చిన్నారులను కరిచిన కుక్క బాబులకు తీవ్ర గాయాలు కావడంతో రెబ్బెన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నా హాస్పిటల్ సిబ్బంది



## వృద్ధాశ్రమంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో. జనసేన పార్టీ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు గురువారం రాత్రి దేవరపల్లిలో స్థానిక. జై కిసాన్ వృధాశ్రమం లో జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కటింగ్ చేశారు అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ దేవరపల్లి మండలం ఉపాధ్యక్షులు చప్పటి శివ నాగ ప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు ,అంజి ,రంగనాథ్ ,తాతబ్బాయి , గంటా సురేష్ , పసుపులేటి కిరణ్ , మాధవరపు మనోజ్ ,గంటా మహేష్ , రాజు , సతీష్ , మాదాల సుందర్ సింగ్ , పసుపులేటి సాయి , దుర్గా ప్రసాద్ తదితర జనసైనికులు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు వీరికి వృద్ధాశ్రమం నిర్వాహకులు. దయ్యాల భీమరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.




## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**మెదక్ జిల్లా డీఈఓ రాధాకృష్ణ**

**అక్షరవిజేత, పాపన్నపేట**విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకొని భావి భారత శాస్త్రవేత్తలు కావాలని జిల్లా విద్యాధికారి శ్రీ రాధాకృష్ణ ఆకాంక్షించారు. జాతీయ మొదటి అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ధనూర, ఎలకుర్తి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులే దేశ భవిష్యత్తు అనీ, దేశ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి వారి చేతుల్లోనే ఉందని అభిప్రాయపడ్డారు. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని, గ్రామ ప్రజలు కూడా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మార్గనిర్దేశం చేశారు. ఈ



కార్యక్రమంలో టేక్మాల్ మండల విద్యాధికారి శ్రీ నీలకంఠం, జిల్లా



నోడల్ అధికారి శ్రీ సుదర్శనమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు ఏలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ నీలకంఠంతో కల్సి డిఇఓ రాధాకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి పాఠశాలలో విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను డిఈఓ కు వివరించగా సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈవో వెంట ఎంఈఓ నీలకంఠం జిల్లా నోడల్ అధికారి సుదర్శన మూర్తి తదితరులున్నారు. అనంతరం పాఠశాలలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అమరెందర్ రెడ్డి, ఉపాధ్యాయులు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## బ్లిట్జ్ మ్యాగజైన్ లో వచ్చిన వార్తపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు

**హైదరాబాద్**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడారు. తమ వ్యాపార ప్రయోజనాల కోసం ఉద్దేశపూర్వకంగా కుట్రపూరితంగా ఇన్వెస్టర్లను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హిండెన్ బర్గ్ రాసిన వార్తలపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని అన్నారు.తన తమ్ముళ్లు దందాలు చేసోవచ్చు కాని సెబీ చైర్పర్సన్ ఆదాని సంస్థలో షేర్స్ కొనుక్కోవద్దా..? రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) షేర్స్ తీసుకోవడంపై అభ్యంతరం ఎందుకు..? హిండెన్ బర్గ్ సంస్థ రాసిన వార్తలపై సుప్రీంకోర్టు విచారణ జరిపి తీర్పునిచ్చింది. హిండెన్ బర్గ్ ఆరోపణలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి హిండెన్ బర్గ్ రాసిన వార్తల్లో వాస్తవికత లేదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పిందని గుర్తు చేసారు.దేశంలో సెబీమీద, ఆదానీ మీద, సుప్రీంకోర్టు మీద, భారత ప్రజాస్వామ్యం మీద రాహుల్ గాంధీకి నమ్మకం లేదు. కాని, హిండెన్ బర్గ్ రాసే వార్తలను మాత్రం నమ్ముతారు. విదేశీ జర్నలిస్టులు రాసే వార్తలే నిజమంటూ రాహుల్ భావిస్తున్నారు. ఎన్నికల్లో చావుదెబ్బ తిని అహంకారపూరితంగా దేశంలోని వ్యవస్థల మీద దాడిని రాహుల్ గాంధీ కొనసాగించాలను కుంటున్నారు. మరి, బ్లిట్జ్ మ్యాగజైన్ లో వచ్చిన వార్తపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు..? రాహుల్ తోడుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. అదానీని రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టాలని రేవంత్ రెడ్డి ఎందుకు ఆహ్వానించినట్టు..? గతంలో తన వ్యాపారాన్ని విస్తరించాలని రాజీవ్ గాంధీ తనను కోరారని అదానీ చెప్పారు. వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకునేలా ఢిల్లీకి ఆహ్వానించారు. హిండెన్ బర్గ్ ను అడ్డం పెట్టుకొని ఏం చేద్దామని అనుకుంటున్నారు. హిండెన్ బర్గ్ కు ఉన్న క్రెడిబిలిటీ ఏంటో రాహుల్ చెప్పాలి. దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేయాలని కుట్ర చేస్తున్నవారికి కాంగ్రెస్ నాయకులు భజన చేస్తున్నారు. జార్జ్ సోరెస్ లాంటి వారు వ్యాపార సామ్రాజ్యంలో అడ్డగోలుగా సంపాదించేందుకునేందుకు తప్పుడు



వార్తలు రాస్తే.. రాహుల్ గాంధీ లాంటి వారు ధర్నాలు చేస్తున్నారు. సెబీ హిండెన్ బర్గ్ కు నోటీసులు జారీ చేస్తే సమాధానం ఎందుకు చెప్పలేకపోయారు..? రాహుల్ గాంధీ వంటి వారు సెబీని నమ్మరు, అదానీపై నమ్మకం లేదు. కాని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు అదానీతో కలిసి వ్యాపారాలు చేస్తారు. విదేశాల్లో అదానీతో కలిసి తిరుగుతూ, వ్యాపార ఒప్పందాలు చేసుకుంటారు. మళ్లీ భారత్ కు వచ్చిన తర్వాత అదానీపై ఆరోపణలు గుప్పిస్తారని అన్నారు. రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులు భారత షేర్ మార్కెట్ ను దెబ్బ తీయాలని అనుకుంటున్నారా.. భారత ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయాలనుకుంటున్నారా..? హిండెన్ బర్గ్ సంస్థ, జార్జ్ సోరెస్ కలిసి చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాహుల్ గాంధీ బ్రిటిష్ పౌరుడిని చెప్తూ వివరాలతో సహా కోర్టులో సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారు. రాహుల్ బ్రిటన్ లో కంపెనీని స్థాపించారని, ఆయన బ్రిటన్ పౌరుడని వివరాలు సమర్పించారు. దీంతో సిటిజన్ షిప్ తీసేస్తారేమోననే ఉద్దేశంతో రాహుల్ తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. షేర్స్ కొని, అమ్ముకునే బ్రోకర్ రాసిన వార్తతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు గొడవలు సృష్టించాలనుకోవడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో బ్లిట్జ్ పేపర్ పై సీబీఐ విచారణ జరపాలని ముఖ్యమంత్రులతో లేఖలు రాయించగలరా..? అదానీ-హిండెన్ బర్గ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాహుల్ గాంధీ ఇప్పటికైనా గౌరవించాలి. లేదంటే రానున్న రోజుల్లో జవాబు దారీగా నిలబడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాంమని అన్నారు.